

తిరుమల శ్రీవారికి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన అజ్ఞాత భక్తుడు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



సీఎం పదవికి రాజీనామా చేయనంటున్న మమతా బెనర్జీ..

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 69 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 06-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మా సొంత వాహనాల్లోనే వెళుతున్నాం

మా డబ్బుతోనే పర్యటిస్తున్నాం: నారా లోకేష్



- టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమం
- హాజరైన టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్
- ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు
- పనితీరు ఆధారంగానే పార్టీలో పదవులు.. పనిచేయకపోతే వేటేనని హెచ్చరిక
- అహంకారం వీడి ప్రజల మనసులు గెలిస్తేనే మళ్లీ గెలుస్తామన్న లోకేష్
- కేడర్‌పై పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగిస్తామని భరోసా

"ముఖ్యమంత్రి చంద్రబాబు, నేను ప్రభుత్వ పర్యటనలకు మా సొంత వాహనాలనే వినియోగిస్తున్నాం. వ్యక్తిగత - మిగతా 2 లో

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్



- దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన - మిగతా 2 లో

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్

- చంద్రబాబు చొరవను కొనియాడిన పల్లా, కొండపల్లి శ్రీనివాస్
- విశాఖ కేంద్రంగా దక్షిణ తీర రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గెజిట్ విడుదల
- సీఎం చంద్రబాబు నిరంతర కృషితోనే ఇది సాధ్యమైందని టీడీపీ నేతల ప్రశంస
- జూన్ 1 నుంచి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభం
- విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి రాక
- గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని విమర్శలు



2లో

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, చిరకాల వాంఛ అయిన విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ తీర రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో

# విజయ్ మా పార్టీ మద్దతు కోరారు

## ఢిల్లీలో కీలక భేటీ తర్వాత కేసీ వేణుగోపాల్ ప్రకటన

- విజయ్ అభ్యర్థనపై చర్చించడానికి ఖర్గే, రాహుల్ గాంధీ, సీనియర్ల సమావేశం
- సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీ వేణుగోపాల్
- విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తమిళనాడు యూనిట్‌దేనని స్పష్టీకరణ



2లో

విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ తమ మద్దతును కోరిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన బలం 118. టీవీకే 108 సీట్లు సాధించినప్పటికీ, మరో పదిమంది ఎమ్మెల్యేల అవసరం ఉంది. ఈ క్రమంలో డీఎంకే కూటమిలోని కాంగ్రెస్, వీసీకే, వామపక్షాలు మద్దతును టీవీకే తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం కోరవచ్చనే ప్రచారం జరిగింది. తాజాగా

## ఓడిపోయిన 24 గంటల్లోనే నియోజకవర్గంలో పర్యటించిన స్టాలిన్



- కొళత్తూరు నియోజకవర్గం నుంచి ఓడిపోయిన స్టాలిన్
- ఓడిపోయిన మరుసటిరోజే నియోజకవర్గంలో పర్యటన
- 'ఎక్స్' వేదికగా ఫొటోలు పంచుకున్న స్టాలిన్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘోర ఓటమి చవిచూసింది. కొళత్తూరు అసెంబ్లీ - మిగతా 2 లో

## ప్రధాని మోదీ, రాహుల్ గాంధీకి థ్యాంక్స్ చెప్పిన విజయ్



- ఫలితాల తర్వాత ఎక్స్ వేదికగా తొలిసారి విజయ్ స్పందన
- ప్రజాశ్రేయస్సే తమ ఏకైక లక్ష్యమన్న విజయ్
- ఈ కృషిలో కేంద్రం సహకారం కావాలని ప్రధానికి విజ్ఞప్తి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి టీవీకే పార్టీ - మిగతా 2 లో

# బెంగాల్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం

- మోదీకి ట్రంప్ అభినందనలు.. అంతర్జాతీయ మీడియా కథనాలు
- 15 ఏళ్ల మమతా బెనర్జీ పాలనకు ముగింపు
- ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ప్రజా శక్తి సాధించిన విజయమని అభివర్ణించిన ప్రధాని మోదీ
- ఇది బీజేపీ ఏడేళ్ల కృషి ఫలితమన్న విశ్లేషకులు



పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ చరిత్రాత్మక, నిర్ణయాత్మక విజయం సాధించింది. ఈ అపూర్వ గెలుపుపై ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు - మిగతా 2 లో

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు



ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు జరగడం వల్లే ప్రతిపక్షాలు ఓటమి పాలయ్యాయని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సుమారు 31 లక్షల మంది ముస్లిం ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని, ఇది మమతా బెనర్జీపై తీవ్ర ప్రభావం చూపిందని - మిగతా 2 లో

## మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ గతంలో ఓట్ చోరీ చేసే గెలిచారా?

- ఈ నెల 10న రాష్ట్రానికి వచ్చే మోదీకి స్వాగతం పలకాలన్న బీజేపీ చీఫ్
- ఓట్ చోరీ జరిగిందని మమతా బెనర్జీ అంటే, రాహుల్ సమర్థించడం విడ్డూరమని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పు సమర్థవంతమైనదన్న రామచందర్ రావు



మమతా బెనర్జీ, రాహుల్ గాంధీలు గతంలో ఓట్ చోరీ చేసే ఎన్నికల్లో గెలిచారా? అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. ఈరోజు హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, యావత్ ప్రపంచం ఆర్థికమాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే మోదీ ఆధ్వర్యంలో భారతదేశం ప్రగతి పథంపై పరుగులు పెడుతోందని అన్నారు. ఈ నెల 10వ తేదీన రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలకాలని కోరారు. బెంగాల్‌లో - మిగతా 2 లో

## తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలపై

# సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం

- పలు సూచనలు చేసిన రఘురాం రాజన్
- మూడు, నాలుగు నెలల్లో హైదరాబాద్ పర్యటనకు రానున్నట్లు తెలిపిన రఘురాం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంకు పలు సూచనలు
- పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు ఏఐపై కమిటీ వేస్తామన్న సీఎం



2లో

పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు సిలబస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కమిటీ వేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కమిటీకి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ను సీఎం కోరారు. ఏఐని సరైన విధానంలో వినియోగిస్తే అందరికి మేలు జరుగుతుందని రఘురాం రాజన్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు

# విజయ్ మా పార్టీ మద్దతు కోరారు

మొదటిపేజీ తరువాయి - కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం మద్దతు కావాలంటూ విజయ్ కాంగ్రెస్ పార్టీని సంప్రదించారని తెలిపారు. అయితే విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూనిట్ అని స్పష్టం చేశారు. ఈ మేరకు, నిర్ణయం తీసుకోవాల్సిందిగా తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కు ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ఒక పార్టీ నిర్ణయం తీసుకోవడానికి ముందు రాజకీయ వ్యూహం, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, విజయ్ అభ్యర్థనపై చర్చించడానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన నివాసంలో సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ, తమిళనాడు పార్టీ ఇన్‌ఛార్జ్ గిరిష్ చోడంగర్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం కేసీ వేణుగోపాల్ పైవిధంగా స్పందించారు.

# బెంగాల్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం

మొదటిపేజీ తరువాయి - డొనాల్డ్ ట్రంప్ అభినందనలు తెలిపారు. ఈ విజయాన్ని వైట్‌హౌస్ "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించింది. "భారత్‌కు మోదీ వంటి నాయకుడు ఉండటం అదృష్టమని, ఆయన నాయకత్వంపై తమకు ఎంతో అభిమానం ఉందని గత నెల ఫోన్ సంభాషణలో ట్రంప్ ప్రధానితో చెప్పారని" వైట్‌హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ తెలిపారు. ఈ విజయంతో పశ్చిమ బెంగాల్‌లో సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనకు తెరపడింది. వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం, ఈ ఫలితం ప్రధాని మోదీకి తన మూడో పర్యాయ పాలన మధ్యలో రాజకీయంగా మరింత బలాన్ని చేకూర్చింది. ఈ విజయం అనంతరం ఢిల్లీలో మద్దతుదారులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. "బెంగాల్ భవిష్యత్తులో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రజాశక్తి గెలిచింది. బీజేపీ సుపరిపాలన రాజకీయాలకు ప్రజలు పట్టం కట్టారు. పశ్చిమ బెంగాల్ ప్రజలందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని ఆయన అన్నారు. మోదీ ఇప్పటివరకు గెలిచిన అత్యంత కఠినమైన రాజకీయ క్షేత్రాల్లో ఇది ఒకటని బీబీసీ తన కథనంలో పేర్కొంది. ది గార్డియన్ రిపోర్ట్ ప్రకారం, ఇది బీజేపీ నాయకత్వం ఏడేళ్లుగా పన్నిన వ్యూహం ఫలితమని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌కు చెందిన రాహుల్ వర్మ విశ్లేషించారు. "బెంగాల్‌లో బీజేపీకి బలమైన, వ్యవస్థీకృత నిర్మాణం ఉంది. హిందూ ఓట్ల ఏకీకరణ జరగకుండా ఇంతటి విజయం సాధ్యమయ్యేది కాదు" అని ఆయన వివరించారు. చాలా కాలంగా ప్రాంతీయ, వామపక్ష రాజకీయాలకు కంచుకోటగా ఉన్న బెంగాల్‌లో బీజేపీ విజయం భారత రాజకీయ చిత్రపటంలో ఒక ముఖ్యమైన మార్పు అని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

# ఓడిపోయిన 24 గంటల్లోనే నియోజకవర్గంలో పర్యటించిన స్టాలిన్

మొదటిపేజీ తరువాయి - నియోజకవర్గం నుంచి డీఎంకే అధినేత స్టాలిన్ కూడా టీవీకే పార్టీకి చెందిన వీఎస్ బాబు చేతిలో 8 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. తన పార్టీ ఓడిపోవడంతో పాటు, స్వయంగా తాను ఓడిన తన నియోజకవర్గంలో స్టాలిన్ ఫలితాలు వచ్చిన 24 గంటల్లోనే పర్యటించారు. గతంలో మూడుసార్లు తనను గెలిపించిన ఆ నియోజకవర్గం ప్రజలను కలిసి మాట్లాడారు. ఈ పర్యటనకు సంబంధించి ఫొటోలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. కొళత్తూరుతో తనకు ఉన్న అనుబంధం గెలుపోటములకు అతీతమైనదని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గం ప్రజలు తనకు పదిహేనేళ్ల పాటు అండగా నిలిచారని చెప్పారు. తన శక్తి మేరకు అభివృద్ధి పథకాలను విజయవంతంగా అమలు చేశానని, రాష్ట్రంలో దీనిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో పనిచేశానని పేర్కొన్నారు. ప్రజలు లేవనెత్తిన ప్రతి సమస్యనూ నెరవేర్చేందుకు సగర్వంగా ఈరోజు తన నియోజకవర్గంలో ప్రజలను కలిసి కృతజ్ఞతలు చెబుతున్నానని తెలిపారు. ఈ నియోజకర్గంలో తాను వెళ్లిన ప్రతి వీధిలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు, పార్కులు, లైబ్రరీలు, మ్యారేజ్ హాలులు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, కాలేజీలను చూసి తన విధులను తాను నిర్వర్తించాననే సంతృప్తి కలుగుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడైనా అండగా ఉంటానని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు.

# మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ గతంలో ఓట్ చోరీ చేసే గెలిచారా?

మొదటిపేజీ తరువాయి - 100 సీట్లలో ఓటు చోరీ జరిగిందని మమతా బెనర్జీ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వీళ్లకు ఓటు చోరీ అలవాటు కాబట్టే అప్పుడు గెలిచారని చురక అంటించారు. ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పును అంగీకరించాలని, కానీ ప్రజలను అవమానపరిచే మాటలు సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తిమంతమైనదని అన్నారు. ప్రజాతీర్పును మమతా బెనర్జీ అవమానిస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడం విడ్డూరమని మండిపడ్డారు. మూడుసార్లు మమతా బెనర్జీ గెలిచినప్పుడు తాము ఏమీ అనలేదని, ప్రజాతీర్పును గౌరవించామని అన్నారు. కానీ వాళ్లు ఓడిపోతే మాత్రం ఈవీఎంలను తప్పుబడుతున్నారని మండిపడ్డారు. ఈసీఐని, దేశాన్ని నిందించడం ఏమిటని రామచందర్ రావు ప్రశ్నించారు.

## ప్రధాని మోదీ, రాహుల్ గాంధీకి థ్యాంక్స్ చెప్పిన విజయ్

మొదటిపేజీ తరువాయి - అధ్యక్షుడు, ప్రముఖ సినీ నటుడు విజయ్ థ్యాంక్స్ చెప్పారు. 'ఎక్స్' వేదికగా ఆయన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 234 స్థానాలకు గాను టీవీకే పార్టీ 108 సీట్లలో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో తమ పార్టీ విజయాన్ని అభినందించిన ప్రధాని మోదీ, రాహుల్ గాంధీలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఫలితాల తర్వాత ఆయన 'ఎక్స్' వేదికగా తొలిసారి స్పందిస్తూ, ప్రజా శ్రేయస్సే తమ ఏకైక లక్ష్యమని విజయ్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రగతి, తమిళనాడు ప్రజల సంక్షేమంపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కృషిలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ప్రధానిని విజ్ఞప్తి చేశారు. తనకు ఫోన్ చేసి అభినందనలు తెలిపిన రాహుల్ గాంధీకి విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించేందుకు సమష్టి సహకారం ద్వారా రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇస్తామని విజయ్ అన్నారు.

# మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి - ఆరోపించారు. మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన భవానీపూర్ నియోజకవర్గంలో కూడా ఇదే తరహాలో ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఇదే వ్యూహం అమలు జరిగిందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొళత్తూరులో ఓడిపోవడానికి ఓటర్ల గల్లంతు కూడా ఒక కారణమని ఆయన విశ్లేషించారు. కేవలం కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియపై ప్రతిపక్షాలు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని, బీజేపీ విజయం వెనుక ఇటువంటి సాంకేతిక వ్యూహాలు ఉన్నాయని ఒవైసీ ఈ సందర్భంగా విమర్శించారు.

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్





మొదటిపేజీ తరువాయి - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మా సొంత వాహనాల్లోనే వెళుతున్నాం

మొదటిపేజీ తరువాయి - పర్యటనలకు కూడా మా సొంత డబ్బునే ఖర్చు చేస్తున్నాం. మేము ప్రజలకు, పార్టీకి పూర్తి జవాబుదారీగా ఉంటున్నాం. కానీ ప్రత్యర్థులు పనిగట్టుకుని మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఫేక్ ప్రచారాన్ని వాస్తవ సమాచారంతో కార్యకర్తలు తక్షణమే తిప్పికొట్టాలి" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కేడర్ అత్యంత అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో లోకేష్ పాల్గొని, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయకులు, కార్యకర్తలు అహంకారం ప్రదర్శించకుండా ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. "గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడానికి గొడ్డలి పార్టీ వారి అహంకారమే కారణం. మనం ఆ తప్పు చేయకూడదు. అహంకారం వీడి, సత్ప్రవర్తనతో, మంచి మాటలతో ప్రజల మనసులు గెలవాలి. అప్పుడు ప్రజలే మనల్ని మళ్లీ మళ్లీ గెలిపిస్తారు" అని హితవు పలికారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని లోకేష్ అన్నారు. "దేశంలోనే రూ.4 వేల పింఛను ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. 'తల్లికి వందనం' కింద విద్యార్థులకు రూ.15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. పోలవరం పూర్తికావొస్తోంది, అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు రాష్ట్రానికి చాలా అవసరం" అని ఆయన వివరించారు. పార్టీలో పనితీరే కొలమానమని, ప్రతి నాయకుడి పనితీరును అధినేత చంద్రబాబు ప్రతి మూడు నెలలకోసారి సమీక్షిస్తారని లోకేష్ హెచ్చరించారు. "పనిచేయని వారి పదవులు ఊడతాయని చంద్రబాబు గారు మాతో నిర్మొహమాటంగా చెప్పారు. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకుని పనిచేయాలి. పార్టీలో ఇప్పుడు కోటరీలు లేవు. సామాన్య కార్యకర్త సైతం నేరుగా అధినేతను కలిసే అవకాశం ఉంది" అని తెలిపారు. పార్టీలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపైనే చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. "తెలుగుదేశంలో వ్యక్తులు కాదు, పార్టీయే శాశ్వతం. నాయకుల మధ్య విభేదాల వల్ల అంతిమంగా పార్టీ నష్టపోతుంది" అని అన్నారు. 2027 నాటికి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తానని, కేడర్‌పై పెట్టిన అక్రమ కేసులను పూర్తిగా తొలగిస్తామని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. బీజేపీ వంటి పార్టీలు దీర్ఘకాలం అధికారంలో కొనసాగేందుకు అమలుచేస్తున్న విధానాలను అధ్యయనం చేస్తున్నామని, పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని కీలక హామీ నెరవేరినట్లయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్ష, పట్టుదల వల్లే ఇది సాధ్యమైందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వేర్వేరుగా పేర్కొన్నారు. జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా ఈ జోన్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు స్పందిస్తూ, ఉత్తరాంధ్ర ఆశయాలు, పోరాటాలకు న్యాయం జరిగిందన్నారు. విభజన చట్టంలోని హామీని నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని, 2014-19 మధ్య టీడీపీ ఎంపీలు పార్లమెంటులోనూ, బయట చేసిన పోరాటాల ఫలితమే ఈ రోజని గుర్తుచేశారు. 2019లో జోన్ ప్రకటించినప్పటికీ, 2019-24 మధ్య గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, భూసేకరణ వంటి కీలక పనుల్లో అలసత్వం ప్రదర్శించడం వల్లే ప్రాజెక్టు నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖతో చర్చలు జరిపి ప్రక్రియను వేగవంతం చేశారని పల్లా వివరించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించడంతో కేంద్రం గెజిట్ విడుదలకు మార్గం సుగమమైందని తెలిపారు. ఈ జోన్ పరిధిలోకి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు రానున్నాయి.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిస్తూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 22 మంది ఎంపీలు ఉండి కూడా ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు చొరవతోనే రైల్వే ప్రాజెక్టులకు రూ.19,000 కోట్లకు పైగా నిధులు సాధించామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణతో పాటు గూగుల్, కాగ్నిజెంట్ వంటి సంస్థలను ఉత్తరాంధ్రకు తెచ్చిన ఘనత చంద్రబాబు, లోకేశ్‌లదేనని కొనియాడారు. ఈ చారిత్రాత్మక విజయం వెనుక ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ శ్రీభరత్, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేశ్ వంటి వారి సమిష్టి కృషి ఉందని పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రలో వేలాది ఉద్యోగాలు వస్తాయని, పారిశ్రామిక అభివృద్ధికి, రవాణా వ్యవస్థ మెరుగుదలకు ఇది దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం

మొదటిపేజీ తరువాయి - ప్రణాళికలపై జరిగిన సమావేశంలో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు.

**సులభతర వ్యాపార విధానాలపై :** యువత నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటే అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రఘురాం రాజన్ అన్నారు. మానవ వనరుల అభివృద్ధి కోసం పోషకాహార లోపం సమస్య తగ్గించుకోవాలని సూచించారు. కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ప్రభుత్వాల సులభతర వ్యాపార విధానాలపై ఆధారపడి ఉంటాయని రఘురాం రాజన్ అన్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహిస్తే మరింత ఉపయోగం ఉంటుందన్నారు. డేటా సెంటర్‌లకు విద్యుత్, నీరు ఎక్కువ : తమిళనాడు తరహా పారిశ్రామిక విధానం ఉంటే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించవచ్చునని రఘురాం రాజన్ తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. డేటా సెంటర్లకు విద్యుత్, నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని ఆర్బీఐ మాజీ గవర్నర్ అభిప్రాయపడ్డారు. మూడు నాలుగు నెలల్లో హైదరాబాద్ పర్యటనకు రానున్నట్లు రాజన్ తెలిపారు. మిడిల్ లెవల్ ఉద్యోగాల కల్పన కోసం స్కిల్స్ యూనివర్సిటీ, ఏటీసీలను అభివృద్ధి చేస్తున్నట్లు రఘురాం రాజన్‌కు సీఎం వివరించారు.

**ఇండస్ట్రీలకు అన్ని సదుపాయాలు ఉన్నాయి :** రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన అన్ని సదపాయాలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో సులభతర వ్యాపారానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో సీఎస్ రామక్రిష్ణారావు, ఉన్నతాధికారులు శేషాద్రి, అజిత్ రెడ్డి, జయేష్ రంజన్, వాణీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ం

**ఏఐని ఏకీకృతం చేయడంపై సాయం :** పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వైద్య విద్య పాఠ్యాంశాలలో ఏఐని ఏకీకృతం చేయడంపై సిఫార్సులు అందించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడంలో సహాయపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్‌ను కోరారు. మధ్యస్థాయి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, అధునాతన శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. కీలక మౌలిక సదుపాయాలు ఉన్నాయి : ఏఐని సక్రమంగా వినియోగించడం వల్ల సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుందని రాజన్ పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధికి అవసరమైన భూమి లభ్యత, పటిష్టమైన ప్రాథమిక సౌకర్యాలతో సహా అన్ని మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయని, భవిష్యత్ అవసరాలను తీర్చడానికి విద్యుత్ ఉత్పత్తిని విస్తరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతో పాటు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్ వంటి కీలక మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్ల కోసం ప్రణాళికలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పటిష్టమైన శాంతిభద్రతలు ఉన్నాయని, మొత్తం మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధిని సాధిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తో ముందుకు సాగుతోందని యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామన్నారు. అధునాతన శిక్షణను అందించడానికి ఐటీఐలను ఏటీసీలుగా ఉన్నతీకరిస్తున్నట్లు తెలిపారు. వ్యాపార సౌలభ్యానికి తెలంగాణ అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తోందని, ఫార్మా, ఐటీ, డేటా సెంటర్ల వంటి రంగాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందిస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# సాగు బాగు కోసం సంగ్రామం




'పొలాలకు పోతూ, వస్తూ ఎదురుపడ్డోళ్లమంతా ఎదల దుఃఖం పంచుకుంటున్నాం' అని ఇటీవల గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పలుకరిస్తే, జంగిలప్ప అనే రైతు నాతో ఆవేదనను పంచుకున్నాడు. 'రైతుకు ఏమియ్యకున్నా పురస్తేగాని, కనీసంగా పట్టింపు కూడా లేదని అర్థమైనాక అనాథలతీరైతిమని, రెక్కల కష్టం తప్ప మరేపనీ ఎరుగని రైతు లోలోపల తల్లడిల్లిపోతడన్న' అంటూ ఇంజన్న అనే పేద రైతు జతకూడి చెప్తుంటే అక్కడున్న మా అందరిలో ఆవేదన కలిగింది. ఇప్పుడు ఏ ఊర్లో, ఏ రైతును పలుకరించినా ఆ రైతుల్లానే వేదనను వెళ్లగక్కుతున్నారు. వదిలించుకున్న వేదనను మళ్లీ తగిలించుకొని విలవిల్లాడిపోతున్నారు. తెగులంటుకున్న తెలంగాణల గ్రామాలన్నీ దిగులంటుకొని దినదిన గండంలా గడుపుతున్నాయి. ఏ పీడదినాలైతే మళ్లీ కలలో కూడా రాకూడదని పోరాడారో అవే కల్లంలోకి, అందరి పల్లెంలోకి వచ్చి పడ్డాయి. రెండున్నరేండ్లుగా రేవంత్ సర్కార్ రీతిలేని పనితీరు వల్ల, రాష్ట్ర పునాది రంగంలో పస్తుల విధానం పునరావృతమయ్యింది. దశాబ్దాల పోరాటం, తొమ్మిదిన్నరేండ్ల ప్రగతి విప్లవ ఫలాలు బాల నాగమ్మ కథ సినిమాలో మాయలఫకీరు నాగమ్మను మాయం చేసినట్లు అయిపోయాయి. నిజానికి దశాబ్దాల విధ్వంస, వివక్షా విధానాల బారినపడి అప్పులు తప్ప ఏవీ పండవని ఆశలు చాలించుకున్న సాగు రంగాన్ని సస్యశ్యామలం చేయటానికి కేసీఆర్ ప్రభుత్వం పడరాని పాట్లెన్నో పడింది. రాష్ట్ర ఏర్పాటుకు మునుపు వ్యవసాయం దండగ లాంటి అనేక మాటలు పాలకుల నోటి వెంటే వినీవినీ, నీళ్లు లేక, కరెంట్ రాక రాత్రీపగలూ సేను సెలకల కోసం చకోరపక్షుల్లా బతికిన రైతులు వ్యవసాయంపై విశ్వాసం వదిలేశారు. ఆశ, ఆత్మవిశ్వాసం ఆవిరైన అన్నదాతలు అప్పులు, ఆత్మహత్యలు భరించలేక సేద్యానికి సెలవని వలసల జీవితం ఎంచుకున్నారు. అలాంటి అభద్రతాభావంలో తలమునకలై ఉన్న రైతు లోకంలో విశ్వాసం వికసింపజేయటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వశక్తులు వొడ్డింది. బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణ చారిత్రక నేపథ్యం, భౌగోళిక స్థితిగతులు, సామాజిక అవసరాలపైనే ఆర్థిక నమూనాను రూపొందించుకొని అమలుపరిచింది. పునాదిలో ఆరోగ్యకర స్థితిని స్థిరపరచకుండా, ఉపరితలంలో ఏ ఆర్థిక నమూనాతో ఊరేగినా వొరిగేదేమీ ఉండదనే దృష్టికోణం కలిగిన సర్కార్ కాబట్టే రైతు సంక్షేమ పథకాలను అత్యంత ప్రాధాన్యంగా ఆచరించింది.తెలంగాణ వార్తలు సాగునీరు, విద్యుత్తు, విత్తన పంపిణీ, పంటల కొనుగోలు ఇలా అన్నింటా ప్రతి ఏటా ఏమరుపాటుతో నడుచుకున్నది. అయితే ఏడు దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమ పథకాల పేరిట అనుసరించిన మూస, మోస విధానాల వొరవడికి స్వస్తిపలికి వ్యవసాయరంగ శాశ్వత స్థిరీకరణకు లోతైన, మానవీయ నమూనాను కేసీఆర్ సర్కార్ సాగు రంగంలో అమలు చేసింది. గుండెల నిండా తెలంగాణ తప్ప మరే ధ్యాస లేని గుణమున్న సర్కార్ కాబట్టే చెరువుల నుంచి నదుల వరకు ఏ నీటిబొట్టునూ వదలకుండా వొడిసిపట్టి, వ్యవసాయానికి అనుసంధానించింది కేసీఆర్ ప్రభుత్వం. గోదావరి నుంచి కృష్ణా, తుంగభద్ర వరకు ఏ నది నీటినీ నిరుపయోగంగా కిందకు వదలకుండా కాళేశ్వరం మొదలు తుమ్మిళ్ల దాకా ఏయే ప్రాజెక్టులు, ఎన్నెన్నో ఇక్కట్లను దాటి, వ్యయప్రయాసాలకు వోర్చి కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందో మన కండ్లకు కనిపిస్తున్నాయి. ఎనిమిదేండ్లలో లక్షా 76 వేల కోట్లను ఒక్క సాగునీటి రంగం మీదనే ఖర్చు చేసి కోటిన్నర ఎకరాలకు సాగునీరు అందించిన సర్కార్ ఈ దేశంలో ఏదైనా ఉన్నదా? లక్షా 37 వేల కోట్లు ఖర్చు చేసి 7 వేల మెగావాట్ల నుంచి 19,464 మెగావాట్లకు స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచటమే కాదు, 6 లక్షల 87 వేల 500 కోట్ల ఆస్తులను విద్యుత్తు రంగంలో సృష్టించింది బీఆర్ఎస్ సర్కార్. కల్లాల్లోనే రైతుల సంపద వడగండ్ల వానకు ఆగమైపోరాదనే దృఢసంకల్పంతో 4 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 24.73 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యానికి నూతన గిడ్డంగులు నిర్మించటమే కాదు, లక్షా 35 వేల కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఆసరాగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రైతుబంధు, బీమా ఇలా ఎన్నో మానవీయ పథకాల అమలేకాదు, అడుగడుగునా రైతులకు అన్నీ తానై వెంట నిలిచింది. రేవంత్ సర్కార్ వచ్చిందే తడవుగా రాచి రంపా న పెట్టటానికి అన్నట్లు రైతుబంధుకు గండికొట్టి, నీటి ఇక్కట్లు, కరెంట్ కష్టాలకు తెరలేపింది. చివరికి పండించిన పంటనూ కొనకుండా రైతుల ఉసు రు పోసుకుంటున్నది. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రె స్ ఇచ్చిన గ్యారెంటీలను గుర్తుచేసుకుంటే సీఎంతో ఏ బేతాళ మాంత్రికుడు కూడా తూగలేడు. ప్రతి మండలంలో అధునాతన మార్కెట్ యార్డ్ నిర్మాణంతో పాటు అనేక హామీలిచ్చి ఆదర్శ రైతు రాజ్యం తెస్తామని పాలకులు గొప్పలు చెప్పారు. కానీ రెండున్నరేండ్లలో పట్టించుకునే నాథుడే కరువై అనాథనైపోయాననే వేదనకు రైతు లోకాన్ని గురిచేశారు. రైతు భరోసా ఎగ్గొట్టినా అసమర్థుడని తిట్టి వదిలేశారు. కానీ చివరికి రెక్కల కష్టాన్ని కూడా కొనకుండా వెక్కిరిస్తున్న కాంగ్రెస్ సర్కార్ తీరును మాత్రం రైతాంగం జీర్ణించుకోలేకపోతున్నది. కండ్లెదుటే కల్లాలన్నీ అల్లకల్లోలంగా మారిపోతున్నాయి. ఇప్పుడు ఏ ఊరి రైతును కదిలించినా కండ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. గ్యారెంటీలు ఎగ్గొట్టిందే కాకుండా, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినవన్నీ కూడా రేవంత్ సర్కార్ నిలిపేసింది. పైగా, వ్యవసాయ రంగంలో విధ్వంసక పాలనా నమూనాను అమలుపరుస్తున్నది. ఇలా ఒకవైపు రైతాంగాన్ని హింసిస్తూ, మరోవైపు ఈనెల 4 నుంచి రైతు వారోత్సవాల పేరిట అసత్యాల దంభాచారానికి ఒడిగట్టిన సర్కార్ గాయం మీద యాసిడ్ పోసినట్లుగా రైతులను ఎగతాళి చేస్తున్నది. అందుకే పొలాలకు పోయే తొవ్వల్లో ఏ ఇద్దరు రైతులు ఎదురుపడ్డా దిగులు పంచుకుంటున్నారు. మన సేద్యం కోసం సంగ్రామం తప్ప మరో మార్గం లేనేలేదు. దానికోసమే నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుతో శంఖారావం పూరిస్తున్నది.

# సాగు యంత్రాలకు రైతులు 15 రోజుల్లోగా దరఖాస్తులు చేసికోండి

సహాయం కోసం ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం సంప్రదించండి



**కాకినాడ, మే 05 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ యాంత్రీకరణ పథకం (2025-26) కింద సాగు యంత్రాలు,వ్యవసాయ పరికరాల కోసం అర్హులైన రైతులు వచ్చే 15 రోజుల్లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేశారు.బుధవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు పేర్కొంటూ రైతులు https://eseed.ap.gov.in/FM/? లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అదనపు సమాచారం,సహాయం కోసం కాకినాడలోని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అధికారులు పేర్కొన్నారు.వివరాల కోసం 96666 22227 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం తెలిపింది.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు లోపల దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## మర్రివేముల లో మాజీ మంత్రి సురేష్ కు ఘనస్వాగతం



**పుల్లలచెరువు మే 05 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్కు మర్రివేములలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. మండలం లోని మర్రివేముల గ్రామంలో శ్రీ రేణుక యల్లమ్మ తల్లి కొలుపు మహోత్సవం భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరై రేణుక యల్లమ్మ ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన గ్రామానికి విచ్చేయడంతో వైసీపీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు హారతులు పట్టి సంప్రదాయబద్ధంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, భక్తులు భారీగా తరలివచ్చి రేణుక యల్లమ్మ తల్లి ని దర్శించుకున్నారు. మహోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబీర్ భాష, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ కృష్ణారెడ్డి, దోర్నాల జడ్పిటిసి సభ్యులు లతా చంద్రకాంత్ నాయక్, త్రిపురాంతకం మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ రామాంజనేయరెడ్డి, దగ్గుల కాశిరెడ్డి, ఎల్లారెడ్డి రోశిరెడ్డి, మల్లెల వెంకటరెడ్డి, సుందర్, ఆళ్ల శ్రీకాంత్ రెడ్డి, గార్లపాటి బ్రహ్మయ్య, రేగుమనుపల్లి మాజీ సర్పంచ్ పాలగిరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభానికి హైకోర్టు జడ్జీలకు ఆహ్వానం



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మే 5):** ప్రత్తిపాడులో నూతనంగా నిర్మితమైన అడిషనల్ కోర్టు ప్రారంభోత్సవాన్ని ఈనెల 10న నిర్వహించనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులను ఆహ్వానించేందుకు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కార్యవర్గం మంగళవారం అమరావతిలోని హైకోర్టుకు వెళ్లింది.ఈ సందర్భంగా న్యాయమూర్తులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి బొంగులూరి మధుబాబు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మంచికంటి శ్రీనివాస భారతి,లైబ్రరీ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,కార్యవర్గ సభ్యులు కూచిమంచి సూర్య ప్రకాశరావు,రాయి అచ్యుత రామారావు,అలాగే సీనియర్ న్యాయవాదులు కొల్లా వీర్రాజు,అనుసింగరాజు కుక్కుటేశ్వరరావు,పలివెల నాగేంద్రరాజు,కాపిశెట్టి శ్రీనివాసరావు తదితరులు హాజరై హైకోర్టు జడ్జీలను ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## ఆశా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలి.సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర

మేడే వారోత్సవాల్లో భాగంగా పుచ్చకా యల మాడ పీహెచ్సీ నందు జండా ఆవి ష్కరించిన.మండల అధ్యక్షురాలు స్వా తి.



**పత్తికొండ మే 05 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని పుచ్చకాయల మా డ గ్రామ ప్రాథమికఆరోగ్య కేంద్రం నందు సిఐటియు ఆశ కార్మిక సంఘం మంగళ వారం మేడే వారోత్సవాలను నిర్వహిం చారు.ఈ సందర్భంగా సిఐటియు జం డా విష్కరించి కార్మిక దినోత్సవాన్ని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాములమ్మ అధ్యక్ష తన వహించారు.సిఐటియు ఆశ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు స్వాతి జెండావిష్కరించగా ముఖ్య అతిథులు గా హాజరైన సిఐటియు మండల కార్య దర్శి ఎం.రవిచంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతీసుకువచ్చిన నాలుగు లేబ ర్ కోడ్లను వెంటనే రద్దుచేసి 29 చట్టాల ను పునరుద్ధరించాలని కార్మికుల పక్షాన అధికార ప్రభుత్వాలు ఉండకపోగా కా ర్పొరేట్ శక్తులకు తలవొగ్గి కార్పొరేటర్లకు లాభార్జన చేస్తూ కార్పొరేటర్ల కనుసన ల్లో నడవడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.ఆశా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా కార్మి కులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వా రిని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు గ్రామీ ణ ప్రాంతాల్లో ఆశా కార్మికులు అందిస్తు న్నటువంటి సేవలు ఎంతో అమోఘ మ ని.ఆరోగ్య ప్రాథమిక కేంద్రం ప్రాంగణం లో పాటలు పాడుతూ మేడే వర్ధిల్లాలని కార్మికలోకం వర్ధిల్లాలని నినాదాలు చే స్తూ పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రాధ.నాగలక్ష్మి .మునిలక్ష్మి. కె.మల్లమ్మ. కె. కేశమ్మ బి.సుధారాణి ఎం.నీలమ్మ,బి.తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం




**యర్రగొండపాలెం మే 05 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని అంబేద్కర్ నగర్ నందు గ ల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) యందు 2026-27 సంవ త్సరానికి గాను మూడో తరగతిలో ప్రవేశానికి గాను విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మొత్తం 40 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.ఇందులో ఎస్టీ 32,ఎస్సీ 5,బీసీ 1,ఓసీ2, ఉన్నాయన్నారు. అలాగే నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు గల బ్యాక్లాగ్ ఖాళీల యందు నాలుగో తరగతి 29, ఐదో తరగతి 28, ఆరో తరగతి 18,ఏడో తరగతి 8, ఎనిమిదో తరగతి 7, తొమ్మిదో తరగతి 10 చొప్పున ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వీటి భర్తీకి కేవలం గిరిజన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 5వ తేది నుంచి జూన్ 12వ తేది వరకు పాఠశాల కార్యాలయం నందు స్వీకరిస్తామన్నారు. రీ.రూపంలో అన్ని తరగతుల యందు గల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# విశాఖ రైల్వే జోన్’ ముఖ్యమంత్రి అభివృద్ధి ఆలోచనల కార్యరూపంలో మరో ప్రధాన అడుగు : ప్రత్తిపాటి

నూతన రైల్వే జోన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు....
పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం
కొత్త జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణతో పాటు..
1039 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు
ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లను అనుసంధానిస్తూ దృఢమైన, విశాలమైన్ రైల్వే కారిడార్



**చిలకలూరిపేట మే 05 (అఖండ భూమి న్యూస్):** “నిన్న అమరావతికి చట్టబద్ధత.. నేడు విశాఖ రైల్వే జోన్ కు గెజిట్ నోటిఫికేషన్, ఇవి రెండూ డబుల్ ఇంజిన్ సర్కార్..రాకెట్ స్పీడ్ వేగానికి, ఢిల్లీ, అమరావతి పాలకుల వేగవంతమైన సుస్థిర పాలనకు గీటురాళ్లు అనే చెప్పాలి. కొత్త రైల్వే జోన్ తో, రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనల కార్యరూపంలో మరో ప్రధాన అడుగు పడినట్లైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషి, పరస్పర సహకారం వల్లే 1 జూన్ 2026 నుంచి అమల్లోకి విశాఖ డివిజన్ కేంద్రంగా నూతన రైల్వే జోన్. 2014 విభజన చట్టం హామీల్లో మరో ప్రధాన వాగ్దానం అమలుపై ప్రజల్లో హర్షాతిరేకాలు. ఈ తరహా రవాణా వ్యవస్థలతో పాటు.. కేంద్రం ఇబ్బడిముబ్బడిగా రాష్ట్ర ప్రగతికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని, అప్పుడే ప్రధాని మోదీ చిరకాల స్వప్నమైన వికసిత్ భారత్ లో ఏపీ కీలక భూమిక పోషించగలుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

**కొత్త జోన్ తో ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లకు..**

కొత్త జోన్ తో పాటు.. ప్రత్యేక వందే భారత్, అమృత్ భారత్ రైళ్ల కేటాయింపుతో రాష్ట్ర రైల్వే వ్యవస్థ మునుపెన్నడూ లేని విధంగా బలోపేతం అవనుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలతో పాటు.. పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం కానుంది. రాష్ట్రంలోని ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లను అనుసంధానిస్తూ దృఢమైన, విశాలమైన సరికొత్త రైల్వే కారిడార్ ఏర్పడనుంది. చౌకైన, సౌకర్యవంతమైన, మెరుగైన రైల్వే ప్రయాణ సౌకర్యంతో పాటు భారీ సరుకు రవాణా వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి రానుంది. కొత్త జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణతో పాటు.. 1039 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది.” అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 10లో మండల టాపర్ మెహతాబ్ ను అభినందించిన డాక్టర్ షేక్ ఇస్మాయిల్



**యర్రగొండపాలెం మే 05 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో “బ్రిలియంట్ హై స్కూల్” 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ మెహతాబ్ 589 మార్కులు సాధించిన శు భ సందర్భంగా విద్యార్థిని మెహతాబ్ ను ప్రోత్సహిస్తూ ఘనంగా సత్కరించి రెండు వేల రూపాయలు నగదును అందజేసి రానున్న రోజులలో ఉన్నత విద్యను అభ్యసించాలని ఉన్నత శిఖరాలను అవరోధించాలని డాక్టర్ షేక్ ఇస్మాయిల్ అభినందించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ చదువు తల్లి సరస్వతికి ఈరోజు సత్కారం చేస్తున్నామనే భావన వచ్చిందని అన్నారు.అలాగే ముస్లిం సమాజంలో ఉన్నటువంటి ముస్లిం ఆడపిల్లలకు మెహతాబ్ ఒక ఆదర్శం అని తెలియజేశారు.యర్రగొండపాలెంలోని బ్రిలియంట్ హై స్కూల్ మొట్టమొదటి సంవత్సరం స్థాపించిన తర్వాత పదవ తరగతి సెంటర్ రావడం అలాగే స్థాపించిన మొదటి సంవత్సరంలోనే మండల టాపర్ గా నిలిచినటువంటి విద్యార్థిని మెహతాబ్ బ్రిలియంట్ హైస్కూల్ లో చదవటం చాలా సంతోషకరమైన విషయమని మంచి సంకల్ప దీక్ష ఉన్నటువంటి స్కూల్ కరస్పాండెడ్ కుళ్లాయప్ప గారి లాంటి మనిషి బ్రిలియంట్ స్కూల్ ని స్థాపించడం పశ్చిమ ప్రాంత పిల్లల అదృష్టం అని తెలియజేశారు.అలాగే అన్ని దానాలలో గొప్పదైన విద్యాదానము అందించడానికి పిల్లల ఉన్నత చదువుల కోసము స్కూల్ బిల్డింగ్ నిర్మించిన మొగల్ కరిముల్లా బేగ్ గారిని కూడా అభినందించాలని కోరారు.అలాగే ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ మహిళా విభాగం తరపున ఈరోజు ఈ కార్యక్రమంలో ట్రెజరర్ “బీబాషా” గారు పాల్గొని షేక్ మెహతాబ్ ను ఘనంగా సత్కరించి అభినందించారు

**“బీ బాషా” మాట్లాడుతూ...**

పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి బ్రిలియంట్ స్కూల్ కి మన ఊరికి మంచి పేరు తెచ్చినటువంటి మెహతాబ్ని ప్రోత్సహిస్తూ రానున్న రోజులలో ఉన్నత శిఖరాలు అవరోధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కుల్లాయప్ప బ్రిలియంట్ స్కూల్ బిల్డింగ్ ఓనర్ మొగల్ కరిముల్లా బేగ్, సొసైటీ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ సత్తార్,షేక్ చోటు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థిని కోట భాస్కర మణికంఠేశ్వరికి జ్యోతుల ఫౌండేషన్ ద్వారా ల్యాప్‌టాప్ అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా, జగ్గంపేటమే 05 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామానికి చెందిన పాలిటెక్నిక్ ఆఖరి సంవత్సరం విద్యార్థిని కోట భాస్కర మణికంఠేశ్వరికి జ్యోతుల ఫౌండేషన్ ద్వారా ల్యాప్‌టాప్‌ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి,జ్యోతుల నవీన్ అందజేశారు. కోట కుమార్ రాజు కుమార్తె భాస్కర మణికంఠేశ్వరి పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ల్యాప్‌టాప్ లేక చదువుకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామ టీడీపీ నాయకులు పాలకుర్తి ఆదినారాయణ, పాలకుర్తి లక్ష్మీపతిరావు, ఉండవల్లి చంద్రరావు, పోతుల దుర్గారావు, ఉండవల్లి చిన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నెహ్రూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ల్యాప్‌టాప్‌ను సమకూర్చి అందించారు. ఈ సందర్భంగా మణికంఠేశ్వరి మాట్లాడుతూ పేద విద్యార్థులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న సహాయం ఉన్నత చదువులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించడమే కాకుండా, పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు రుణపడి ఉంటామని అన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్తులో కూడా అర్హులైన విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు.

## జగ్గంపేటలో అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 05 (అఖండ భూమి న్యూస్):** క్షత్రియ సేవా సమితి (రి. నెం. 64/2010), జగ్గంపేట వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మే 7వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జగ్గంపేట గోకవరం రోడ్డులోని క్షత్రియ కళ్యాణ మండపం నందు ఘనంగా జరుగనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు ఒ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సభాధ్యక్షుడిగా నిర్వహించే కార్యక్రమానికి భూపతిరాజు శ్రీనివాస వర్మ కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు, కనుమూరి రఘురామకృష్ణంరాజు శాసనసభ ఉపసభాధిపతి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. గొట్టుముక్కల సూర్యనారాయణ వర్మ (రవి వర్మ)ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, వ్యవస్థాపక అధ్యక్షులు, ధన్వంతరి సహస్రాయు పీఠం, గాదరాడ వారు విగ్రహాన్ని అందించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర, త్యాగాలపై సభ నిర్వహించనున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను, విశిష్ట వ్యక్తులను ఘనంగా సన్మానించనున్నారు. అల్లూరి త్యాగాన్ని, దేశభక్తిని నేటి తరానికి చాటిచెప్పే ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అల్లూరి అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా క్షత్రియ సేవా సమితి సభ్యులు కోరారు.

## పాలిటెక్నిక్‌లో ప్రత్తిపాడు అఖిల్ కోచింగ్ సెంటర్‌కు స్టేట్ ర్యాంకుల వర్షం

--అభినందించిన చైర్మన్ ఇనకోటి గంగాధర్



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మే 5):** స్థానిక అఖిల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు.అఖిల్ కోచింగ్ సెంటర్‌కు చెందిన ఉలిశెట్టి అనిల్ రాష్ట్ర స్థాయిలో 793వ ర్యాంక్,మామిడి కళ్యాణి 2202వ ర్యాంక్ సాధించినట్లు చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల్ కోచింగ్ సెంటర్,అఖిల్ విద్యా సంస్థలు ప్రతీ ఏడాది మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలుస్తున్నాయని చెప్పారు.నాణ్యమైన బోధన,అనుభవజ్ఞులైన అధ్యాపకులు,క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు.విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పుల సత్యనారాయణ,అధ్యాపక బృందం మొయిళ్ల లక్ష్మణ్,కానూరి కాశీనాథ్,ఆకుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన.. ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ






**కాకినాడ జిల్లాజగ్గంపేట, మే 05 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 3 మండలాల్లో గల సచివాలయాల్లో 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ పూర్ణిమ తెలిపారు. వెలుగు ఆఫీస్ నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, స్త్రీ శిశు సంక్షేమ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి సూచనల మేరకు ఈ తరగతులను మే 1 నుండి జూన్ 11 వరకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

**శిక్షణ వివరాలు:**

- రోజులు: ప్రతి వారం మంగళవారం మరియు శుక్రవారం
- సమయం: బాలికలకు ఉదయం 10 నుండి 12 గంటల వరకు, బాలురకు మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు

ఈ తరగతుల్లో మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, గ్రామ మహిళా సమాఖ్య నాయకులు పాల్గొని 11 అంశాలపై అవగాహన కల్పిస్తారు.

ప్రధాన అంశాలు: స్కిల్ డెవలప్‌మెంట్, హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఫైనాన్షియల్ లిటరసీ, పోక్సో చట్టం, డ్రగ్స్ వినియోగం వలన నష్టాలు, ఉపాధి అవకాశాల వినియోగం, బాలికలకు త్రో బాల్, బాలురకు వాలీబాల్ శిక్షణ. 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలందరూ ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ పూర్ణిమ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, బాలబాలికలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహి స్తూ మృతి చెందిన హైమావతి కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి!

హైమావతి కుటుంబానికి ఐదు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి.
ఏఐటీయూసీ కర్నూలు జిల్లా అధ్యక్షు లు ఎన్.కృష్ణయ్య డిమాండ్.

**పత్తికొండ మే5అఖండ భూమి న్యూస్ :** అంగన్వాడి టీచర్ గా పనిచేస్తూ అనారో గ్యంతో మృతి చెందిన కరివేముల గ్రామ అంగన్వాడి టీచర్ హైమావతి కుటుం బాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాల ని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవా రం పత్తికొండలో ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.దేవనకొండ మండలం కరివేముల గ్రామంలోఅంగన్వాడీ టీచరు గా పనిచే స్తున్న హైమావతి 38 సం”2/5/2026 వతేదీన శనివారం ఉదయం అంగన్వా డి సెంటర్ లో తీవ్ర అస్వస్థతకు గురి కా వడం జరిగిందన్నారు.కుటుంబ సభ్యు లు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చే ర్పించడం జరిగిందని ఆదివారం రాత్రి 3:00 గంటలకు.చికిత్స పొందుతూ కో లుకోలేక మరణించడం జరిగిందని ఆవే దన వ్యక్తంచేశారు.మృతి చెందిన హై మావతికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఐసీడీఎస్ అధికారులు మట్టి ఖర్చులకు తక్షణ సాయం15000 రూపాయలు అందించాలని,గ్రాడ్యుటి అమలు చేయా లని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం కల్పించాలని,అంగన్వాడీలపై ప్ర భుత్వం పనిభారం తగ్గించాలని,అధికా రుల వేధింపులు ఆపాలని,అధికారులు పెట్టే వివిధ ఇబ్బందుల వలన మానసిక ఒత్తిడికి గురై పని భారం తట్టుకోలేక తీ వ్ర మనస్థాపాన్ని గురవుతున్నారని తక్ష ణమే హైమావతి కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈసందర్భంగా హైమావతి ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబ స భ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## గోపాలంవారిపాలెం పాఠశాలలో ‘బడిబాట’: చిన్నారులతో ముచ్చటించిన కలెక్టర్ కృతిక శుక్లాలి





**చిలకలూరిపేట మే 05 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండలం గోపాలంవారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ‘బడిబాట’ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, చిన్నారులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న నాణ్యమైన విద్య, వసతులను వివరించిన ఆమె, ప్రతి బిడ్డను బడికి పంపాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ స్వయంగా విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకోవడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ వెల్త్ సెంటర్కు ఎమ్మెల్యేశంకుస్థాపన



**కాట్రేనికోన మే 05 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కొ ప్పిగుంట గ్రామంలో నిర్మించబోయే హెల్త్ వెల్త్ సెంటర్కు మంగళవారం ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు పీహెచ్ సి వైద్యాధికారిణి నీలిమ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో పిల్లర్స్ తదితర నిర్మాణ పనులు చేశారు. భవనం అసంపూర్తిగానిలిచిపోవడంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు దీని నిర్మాణానికి పూనుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు చెల్లి సురేష్, తెలుగు యువత అధ్యక్షుడువంగా దుర్గ, పిఎస్ఎన్ రాజు, వనచర్ల నాగేశ్వరరావు,డి రామకృష్ణంరాజు,వాసంశెట్టి రాజేశ్వరరావు,పేరిచర్ల భాస్కరరాజుతదితరులు పాల్గొన్నారు.

# వై పాలెం లో ప్రతిభకు గౌరవం నియోజకవర్గ యస్ యస్ సి టాపర్లకు ఘన సత్కారం



**యర్రగొండపాలెం మే 05 (అఖండ భూమి న్యూస్):** వై పాలెం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో యస్ యస్ సి ఫలితాల్లో ప్రతి మండల టాపర్లుగా నిలిచిన 5 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ప్రతి విద్యార్థికి ?1116 నగదు బహుమతితో పాటు గిఫ్ట్ హ్యాంపర్ అందజేసి, వారి తల్లితండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కళాభిమాని, విద్యా దాత శ్రీ చిదెళ్ళ నాగేశ్వరరావు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కృషి చేస్తే ఎలాంటి ఉన్నత స్థానాలకైనా చేరుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి తల్లితండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. దేవ ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అలాగే మల్లు నాయక్ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాత చిదెళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయాన్ని సాధిస్తారని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బదరయ్య , పంచాయతీ సెక్రటరీ రామారావు నాయక్ , ఉపాధ్యాయులు సోమశేఖర్, శివశంకర్ నాయక్, అన్సారీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌కు ఘన సత్కారం : గుంటూరు టెక్స్‌టైల్ పార్క్ ప్రతినిధుల అభినందన



**చిలకలూరిపేట మే 05 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌ను గుంటూరు టెక్స్‌టైల్ పార్క్ లిమిటెడ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించారు. గోపాలంవారిపాలెం వద్ద కేంద్ర వస్త్ర పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆమోదంతో ఏర్పాటైన ఈ పార్క్ అభివృద్ధిలో ఆయన అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. మండల పరిధిలోని ప్రభుత్వ యంత్రాంగం తరపున తహసీల్దార్ హుస్సేన్ అందిస్తున్న సేవలను గుర్తించిన పార్క్ యాజమాన్యం, ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసింది.వస్త్ర పరిశ్రమ అభివృద్ధి వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ప్రాంతీయ ప్రగతికి ఇది ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా తహసిల్దార్ తో చర్చించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతు పరిశ్రమల స్థాపనలో పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం ఉంటేనే ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు ?ఈ కార్యక్రమంలో స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు, టెక్స్‌టైల్ పార్క్ ప్రతినిధులు, బాధ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్య మాడుగులమ్మ తల్లి జాతర ముగింపు ఉత్సవాలు



**జి.మాడుగుల, మే 05 (అఖండ భూమి న్యూస్): జి.మాడుగుల:** మండల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ మత్స్య మాడుగులమ్మ తల్లి జాతర ముగింపు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శతకం పట్టు వద్ద నుంచి అమ్మవారి ఘటాలను ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో శక్తి వేషాలు, బిందెల నృత్యాలు, కోలాటాలు, థింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు భక్తి గీతాలతో, హారతులతో పాల్గొని ఉత్సవాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహించారు. ఊరేగింపు అనంతరం అమ్మవారి ఆలయంలో ఘటాలను ప్రతిష్ఠించి ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. మొత్తం కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.

# బాధితులను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ....



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో పాత బస్సు స్టాండ్ ప్రాంతంలో ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదం లో సుమారు 18 దుకాణాలు అగ్నికి అహుతి అయినా సంగతి తెలిసిందే. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ప్రమాద స్థలిని పరిశీలించి అగ్ని ప్రమాదంలో ఆస్థి కోల్పోయిన వ్యాపారులను ఆదుకోవడానికి తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం చేశారు.. బాధితులను ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, కౌన్సిలర్లు షేరు, అన్వార్, వాజీద్, సిద్దిక్, గంప ప్రసాద్, ఆర్డిఓ, తాసిల్దార్, మున్సిపాల్ కమీషనర్, అధికారులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దేశంలో ఇక పై ఏకైక మహిళా సీఎంగా రేఖా గుప్తా రికార్డు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 05 (అఖండ భూమి న్యూస్):** పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో మమతా బెనర్జీ ఓటమితో, ప్రస్తుతం దేశంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా మాత్రమే ఏకైక మహిళా ముఖ్యమంత్రిగా మిగిలారు. 1963 నుంచి ఇప్పటివరకు 18 మంది మహిళలు ఈ పదవిని చేపట్టగా, తాజాగా ఆ సంఖ్య ఒకటికి పడిపోయింది. గతంలో జయలలిత, మమత తరహాలో మహిళా నేతలు మళ్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతారా? భవిష్యత్తులో ఈ కౌంట్ పెరుగుతుందా? అన్నది ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

# పి. కోటకొండలో నీటి సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు

ప్రతి వీధిని పర్యవేక్షించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు

నియోజకవర్గ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు



**దేవనకొండ, మే 05 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు, దేవనకొండ మండలం పి. కోటకొండ గ్రామంలో గత వారం రోజులుగా నెలకొన్న నీటి సమస్యలను పరిష్కరించడానికి ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు ఆధ్వర్యంలో ముమ్మరంగా చర్యలు చేపట్టారు. మంగళవారం నాడు మల్లేపల్లి రంగడు పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాత పైప్‌లైన్లకు మరమ్మతులు చేయడంతో పాటు, అవసరమైన చోట కొత్త పైప్‌లైన్ల నిర్మాణం మరియు బోరు బావులకు కొత్త మోటర్లను బిగించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి రంగడు గారు మాట్లాడుతూ: ^ "ప్రజలకు కనీస అవసరమైన మంచినీటి సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతో వైకుంఠం జ్యోతి గారి సూచనల మేరకు ఈ పనులు చేపడుతున్నాం. తాగునీటితో పాటు పారిశుద్ధ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం, అందుకే ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి." అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, వీధులన్నీ శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలులో జాప్యం

-లారీలు రాక దిగులు చెందుతున్న రైతులు..

-కేవలం రెండు లారీల బస్తాల ధాన్యం మాత్రమే తరలింపు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలం గోవింద్ పెట్ వ్యవసాయ సహకారం పరిధిలో రెండు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సకాలంలో లారీలు రాక ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోవింద్ పెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొలుగోలు కేంద్రంలో ఇప్పటివరకు రెండు లారీల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం బస్తాలను రెండు లారీలలో తరలించారు. గోవింద్ పేట్ సొసైటీ పరిధిలోని మామిడిపల్లిలో సైతం ఇప్పటివరకు రెండు లారీల ధాన్యం బస్తాలు రైస్ మిల్లులకు పంపించారు. గోవింద్ పెట్ లో రైతులు దొడ్డు రకం ధాన్యాన్ని అధికంగా పండించారు. దీంతో కొనుగోలు కేంద్రంలో దొడ్డు రకం ధాన్యం అధికంగా వచ్చింది. దొడ్డు రకం దాన్యం కేంద్రానికి అధికంగా రావడంతో తూకం వేసి కొనుగోలు చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గోవింద్




పెట్, మామిడిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సుమారు 50 వేల ధాన్యం బస్తాలు విక్రయానికి వస్తాయని అంచనా. అయితే సకాలంలో లారీలు రాకపోవడంతో హమాలీలు సైతం ఖాళీగా ఉంటున్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరిగితే అకాల వర్షాలు పడి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వరం కొనుగోలు కేంద్రాలకు లారీలను తరలించి దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లకు తరలించాలని రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

# మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 05 (అఖండ భూమి న్యూస్):** 38వ వార్డులో "ఇందిరమ్మ మహిళా శక్తి" పథకంలో భాగంగా చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**మహిళా సంక్షేమం:** మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఛైర్‌పర్సన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**చీరల పంపిణీ:** వార్డులోని అర్హులైన మహిళలకు ఆమె చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు.

ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే మహిళలు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యూనస్, సిద్దిక్, స్థానిక సీనియర్ నాయకులు చాట్ల రాజేశ్వర్, గొనె శ్రీనివాస్, నాగరాణి లతో పాటు అధికారులు, రాజకీయ పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేదల పక్షపాతి గాంధీజీ ఫౌండేషన్...!

నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యం

నిరుపేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,అరుణ దంపతులు

గాంధీజీ ఫౌండేషన్ వారి 29వ నెల సరుకుల పంపిణీ

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం







**చందూరు మండలం మే 05 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చందూరు పట్టణ కేంద్రంలో స్థానిక గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 29వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ,సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని,ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాక వారి ముఖంలో చిరునవ్వు చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు..గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు.మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ పులిపాటి రాధిక,చిలుకూరి రామేశ్వరి,బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు...

# ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదినం సందర్భంగా స్టీల్ వాటర్ ట్యాంక్ పంపిణీ,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

ఎన్ జి ఓ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అందజేత..

ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి! మే 05 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు,సమాజ సేవకులు, తెలంగాణ టూరిజం కార్పోరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదినం సందర్భంగా ఎన్ జి ఓ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం స్టీల్ వాటర్ ట్యాంక్ ను , శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా ఐవిఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం 8 వేల మందికి తాళి బొట్లను అందజేసిన గొప్ప సామాజిక సేవకులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అని, ఆర్యవైశ్యుల ఐక్యత కోసం రాజకీయంగా సామాజిక ఎదుగుదల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శప్రాయులుగా నిలవడం జరిగిందని,ఇలాంటి సామాజిక సేవలు మరిన్ని కొనసాగించాలని కోరుకున్నారు.ఐవిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్,కొత్త భీమ్ రాజ్,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,రజిత ఐవిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్, ఉద్యాన పంటల సాగు తో అధిక దిగుబడులు







**మే 05 (అఖండ భూమి న్యూస్):** రైతులు ఆయిల్ పంప్, ఉద్యాన పంటలతో ఉద్యాన పంటలతో రైతులు అధిక దిగుబడులతోపాటు ఆర్థికంగా బలోపేతం అవుతారని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అన్నారు. మంగళవారంన్ కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ఆయిల్ పామ్ తోటలో నిర్వహించిన కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు పాల్గొని పంటను పరిశీలించారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటలపై రైతులతో ముఖాముఖి మాట్లాడి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంటలో నాటిన తరువాత సుమారు నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి ప్రారంభమై, ఆర్థిక లాభాలు క్రమంగా పెరుగుతాయని వివరించారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో వచ్చే లాభాలను తెలియజేసి, రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులకు ఎమ్మెల్యే సన్మానించారు.. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నది ఈ ప్రభుత్వం --- ఇదే ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు...!

## ప్రజాసేవకు నిలువెత్తు రూపం బిఎల్ఆర్ : డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత కొనియాడారు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మిర్యాలగూడ పట్టణం మే 05 (అఖండ భూమి న్యూస్):** మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజా నాయకుడు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి.. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డిసిసి పున్న కైలాష్ నేత ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల వేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..అభివృద్ధి ప్రదాతకు నీరాజనాలు ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత మాట్లాడుతూ,బత్తుల లక్ష్మారెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాలను పంచుకునే అరుదైన నాయకుడని కొనియాడారు..మిర్యాలగూడ అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపన, చేస్తున్న కృషి నియోజకవర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు..రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు..ఉత్సాహంగా కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి పున్న కైలాష్ నేత పాల్గొన్నారు..కార్యకర్తల కేరింతలు, బాణాసంచా పేలుళ్ల మధ్య వేడుకలు మిన్నంటాయి..తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు..సేవా కార్యక్రమాలు జన్మదినం సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు,రోగులకు పండ్ల పంపిణీ చేపట్టారు..ఈ వేడుకల్లో స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందరి ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతూ, తన శ్వాస ఉన్నంత వరకు మిర్యాలగూడ ప్రజల సేవలోనే ఉంటానని పునరుద్ఘాటించారు...






# పాల్వంచ పీపీసీని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 05 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలంలోని పీఏసీఎస్ మాచారెడ్డి పరిధిలో కొనసాగుతున్న పాల్వంచ పీపీసీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుండగా, ఒక లారీ లోడింగ్ పూర్తయినట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డీసీవో, డీఎంసీఎస్, డీసీఎస్ఓ అధికారులకు తూకం ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల ధాన్యం త్వరితగతిన కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సరిపడా రవాణా సౌకర్యాలు కల్పించి, రైస్ మిల్లుల వద్ద వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పీపీసీల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. వరి కొనుగోలు పూర్తిగా ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం చేపట్టాలని, ధాన్యసేతు యాప్‌లో కొనుగోలు వివరాలను నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. అలాగే కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని, అన్‌లోడింగ్ అనంతరం వెంటనే ట్రక్ చిట్స్ తీసుకురావాలని, ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం, ధాన్య కుప్పలను వర్షాల నుండి రక్షించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీవో, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, ఎంఎస్ఓ, ఫీల్డ్ ఆఫీసర్, తహసీల్దార్, డీటీసీఎస్, ఏఈఓ, సర్పంచ్, కార్యదర్శి, పీపీసీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

## రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య..

## ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 05 (అఖండ భూమి న్యూస్):** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల



జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్, అశ్విని తానాజీ వాకడే, రాజాగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ సర్వసాధారణం





**వెల్దుర్తి మే 05 (అఖండ భూమి న్యూస్):** గంటలకు, ఎస్ ఈదమ్మ, 5 వ అంగన్వాడి సెంటర్ అంగన్వాడి టీచర్, ఎస్ ఈదమ్మ రిటైర్మెంట్ ఫంక్షన్ను, వెల్దుర్తి సెంటర్ నెంబర్ 8 నందు, ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈదమ్మ వెల్దుర్తి ఐదో సెంటర్ నందు 1990 నుండి ఇప్పటిదాకా, అంగన్వాడి కార్యకర్తగా అవార్డులోని ప్రజలకు, గర్భవతులకు బాలాంతలకు, సున్నా నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు, ఎనలేని సేవలు అందించిందని, ప్రభుత్వము నిర్దేశించిన, విధులన్నీటిని, సక్రమంగా నిర్వహించిందని, సీఎం నుండి, రాష్ట్ర,జిల్లా స్థాయి అధికారుల నుండి ఉత్తమ అంగన్వాడి కార్యకర్తగా అవార్డులు పొందిందని, తోటి అంగన్వాడీ టీచర్లు అందరికీ సహాయ సహకారాలు అందించిందని, కుటుంబంలో కూడా పెద్ద కోడలిగా, మరదు లను, ఆడబిడ్డలను, తల్లి పాత్ర పోషించి, అందరిని ఒక స్థాయిలో ఉంచిందని, కుటుంబం వారు కొనియాడారు. ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ లూకు , సూపర్వైజర్లు, పద్మావతమ్మ, సునీతమ్మ, సుగుణమ్మ సరస్వతమ్మ, లు ఆఫీస్ క్లర్కులు, ఈ దమ్మ టీచర్ చేసిన సేవలు, ఎనలేనివని అని కొనియాడారు. విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, సక్రమంగా విధులు నిర్వహించేదని, వారు కొనియాడారు. ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అందరూ ఆమె చేసినటువంటి అనేక సేవలను గుర్తుచేసుకొని ఆనంద భాష్పాలు రాల్చారు. కర్నూలు జిల్లా అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చాందిని, ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి,నంద్యాల జిల్లా అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. జులేఖ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత, వెల్దుర్తి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సంధ్యారాణి సుజాతాలు ఘనంగా సన్మానం చేసి, ఈదమ్మ గురించి ఈదమ్మ ఆర్గనైజేషన్ లో మండల నాయకురాలుగా, జిల్లా,రాష్ట్ర నాయకురాలుగా, తన తోటి టీచర్లకు, బాధ్యత వహించి, అనేక ఉద్యమాల్లో, చురుకుగా పాల్గొన్నదని,2023 సంవత్సరంలో 42 రోజులు సార్వత్రిక సమ్మె చేసినప్పుడు, ప్రాజెక్ట్ స్థాయిలో తన పాత్ర పోషించిందని, వారు కొనియాడారు, సెక్టర్లోని టీచర్లందరూ, విజయ, జ్యోతి, రేణుకా, శమీనా షబానా, వరలక్ష్మి, సాలమ్మ, నిర్మల సుజాత, రామలక్ష్మి, లక్ష్మీదేవి,సరస్వతి, మాబ్బి,మహేశ్వరీ,ఏష్బెబా,మండలంలోని టీచర్లందరూ, మరియు అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు. ఏబీఎన్ చర్చి పాస్టర్లు, యేసేపు, రవికుమార్ తిమోతి ప్రార్థనతో ప్రారంభించి, దేవుడి వాక్యాలు బోధించారు, వారి కుటుంబంలోని బంధుమిత్రులందరూ, వచ్చి సన్మానించి, ఈదమ్మ గురించి వారికున్నటువంటి బాంధవ్యాన్ని అనుబంధాన్ని కొనియాడారు. ఉద్యోగంలో పదవి విరమణ కంపల్సరీ అని, మిగతా శేష జీవితాన్ని, ఆయురారోగ్యాలతో గడపాలని పాల్గొన్న వారంతా తెలియజేశారు

# గ్రామంలో ఇష్టారాజ్యంగా కరెంటు పనులు

## ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.



**క్రిష్ణగిరి మే 0 5 (అఖండ భూమి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి 24 గంటలు కరెంటు ఉండాలని ఉద్దేశంతో కోట్ల రూపాయలు హెచ్చించి ( రూరల్ డెవలప్మెంట్ స్కీమ్) మండలంలో ఆర్డీఎస్ కరెంటు పనులు ముమ్మారంగా జరుగుతున్నాయి అందులో భాగంగానే మండల పరిధిలోని కోయిలకొండ గ్రామ దళిత కాలనీలో ఆర్డీఎస్ కరెంటు పనులను అధికారులు, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చేపట్టారని కాలనీవాసులు శీలప్ప , కిష్టన్న,రామకృష్ణ, రాముడు, సుదర్శనం, సురేష్,వెంకటేష్, నాగేష్ ,కృష్ణమూర్తి,చిన్న, మోహన్ తదితరులు వాపోయారు. 11 కెవి కరెంటు అంటేనే ఎంతో భయం పొరపాటున తగిలితే మాడి మసై పోవాల్సిందే అలాంటి హై పవర్ ను ఇంటి స్థలాలపై సెంటర్ లో కరెంటు పోల్స్ నాటి అడ్డంగా తీగలు లాగారు. ఇదేమిటని అడిగితే సరైన సమాధానం



చెప్పడం లేదని వారు తెలిపారు. దళిత కాలనీలో కరెంట్ పోల్స్ ను సరైన క్రమంలో నాటకుండా ఇష్టరాజ్యంగా నాటడం సమంజసం కాదని వారన్నారు. దళిత కాలనీలో పో ల్స్ అడ్డదిడ్డంగా నాటారని పనిచేసే సూపర్వైజర్, లైన్ మాన్ అడిగిన వినిపించుకోవడం లేదని వారు తెలిపారు. భవిష్యత్తులో ఇల్లు నిర్మాణం ఎలా చేసుకోవాలి, నచ్చినట్టు కరెంటు పోల్స్ నాటుకుంటూ వెళ్లారు మీ ఇంటి దగ్గర కూడా అడ్డదిడ్డంగా కరెంటు పనులు చేసుకుంటారని వారు ప్రశ్నించారు. స్థానిక కరెంటు ఎ ఈ కి, లైన్ మాన్ కు ఆర్డీఎస్ పనివారికి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డంగా ఉన్న కరెంట్ పోల్స్ తీసేసి సరైన క్రమంలో కరెంటు పోల్స్ నాటించాలని వారు కోరారు.

# విశ్వ కళ్యాణ కారకం రామాయణ పఠనం





**వెల్దుర్తి మే 05 (అఖండ భూమి న్యూస్):** ఆదికవి వాల్మీకి ప్రపంచానికి అందించిన పరమ కళ్యాణ కారకమైన గ్రంథం శ్రీమద్రామాయణమని, రామాయణంలోని ప్రతి అంశము ఈనాటికీ మానవులందరికీ మార్గదర్శనీయాలుగా ఉన్నాయని, శ్రీరామచంద్రుని సుగుణాలు, ధర్మ నిర్వహణ ఆచంద్ర తారార్కము అనుసరణీయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యక్రమనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక కార్యక్రమాలు వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీమద్రామాయణ ప్రాముఖ్యంపై ధార్మిక ఉపన్యాసకులు సాహితీవేత్త కవి రాజహంస డాక్టర్ తొగట సురేశ్ బాబు ప్రవచించారు. ఉపన్యాసకులు మాట్లాడుతూ రామాయణము అన్నదమ్ముల అనుబంధానికి, భార్యాభర్తల అనురాగానికి, పాలకుల ధర్మ నిర్వహణకు, మానవుని పురుషార్థ సాధనకు అవసరమైన అన్ని అంశాలను తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి రంగస్వామి, గ్రామ పెద్దలు కారం రామిరెడ్డి, భజన మండలి అధ్యక్షులు కె. రుక్మాంగధ రెడ్డి, హార్మోనిష్టు గొల్ల చిన్నయ్య, భజన మండలి సభ్యులు తబలిస్ట్ టి. రామాంజనేయులు, వి. శేఖర్, భాష్యం శీలయ్య, చిన్న మాధన్న, సూర మాదన్న, ఎల్లయ్య, వి. రామకృష్ణ, సుంకన్న, చిన్న గోవింద రెడ్డి, బి. మద్దిలేటి, యం. చిన్న రాముడు, పి. సిద్దయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వివాహ సందడిలకు డీజే లు అనుమతించబడవు.. ఎస్ ఐ..



**వెల్దుర్తి మే 05 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి వివాహ సమయంలో డీజేలు పెట్టుకుని డాన్స్ ప్రోగ్రాం లు రోడ్లపై చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు కొట్లాటలకు దారితీస్తున్నందున మరియు ప్రజలకు డీజే ల వలన ఇబ్బంది కలుగుతున్నందున వాటిని నిషేధించడమైనది. కేవలం రథం మీద మరియు వేరే ఇతర వాహనాల మీద పెళ్ళికొడుకు పెళ్ళికూతుర్ని సాంప్రదాయ బద్ధంగా ఊరేగింపు చేసుకోవాలనుకుంటే సన్నాయి మేళం ద్వారా మాత్రమే రాత్రి 10 గంటల సమయంలో లోపలినే ముగించుకోవాలని 10 గంటల తర్వాత ఏటువంటి అనుమతి లేదని తెలియజేయడం అయినది. ఒకవేళ ఎవరైనా సమయం దాటి ఊరేగింపులు చేసిన యెడల పోలీస్ వారు వారిపై తగు చర్య లు తీసుకుంటారని తెలియజేయడమైనది. కావున పై సూచనలు మేరకు ప్రజలందరూ సహకరించవలసిందిగా పోలీసు వారు కోరడమైనది.



# మేక్‌మైట్రిప్ ప్రత్యేక ఆఫర్

## ఇంటర్నేషనల్ టికెట్లపై విడుతలవారీగా చెల్లింపులు



రవాణా సదుపాయాలు సమకూరుస్తున్న మేక్‌మైట్రిప్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి వినూత్న ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకట్టుకోవడంలో భాగంగా తమ ముందస్తు విమాన టికెట్ బుకింగ్ చేసుకున్నవారు ఒకేసారి చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని, విడతలవారీగా చెల్లిస్తే సరిపోతున్నదని వెల్లడించింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న సమయంలో విమాన టికెట్ చార్జిలో 10 శాతం నుంచి 40 శాతం మధ్యలో చెల్లిస్తే సరిపోతున్నదని, మిగతాది ప్రయాణానికంటే ముందు లేదా బుకింగ్ చేసుకున్న నాటినుంచి 45 రోజులు ఏది ముందువస్తే ఆ రోజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను ఎంచుకున్నవారు ఎలాంటి అదనపు చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని పేర్కొంది. విమానయాన రంగంలో ఇలాంటి ఫీచర్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారని, ప్రయాణికులు తమ అంతర్జాతీయ రూట్లకోసం ఒకేసారి చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీరికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టినట్లు మేక్‌మైట్రిప్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సౌజన్య శ్రీవాత్సవ తెలిపారు. ముఖ్యంగా అతిపెద్ద కుటుంబాలు లేదా గ్రూపులు తమ అంతర్జాతీయ బుకింగ్‌లపై ఒకేసారి మొత్తం చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త స్కీంతో వీరికి ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఎక్కువ మంది భారతీయులను అంతర్జాతీయ విమానాల బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ స్కీంనకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించిందని, ఒంటరిగా, జంటలు, కుటుంబాలు అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదన్నారు.

# బిగ్ సి లో సంక్రాంతి ఆఫర్లు



సంక్రాంతి ఆఫర్లను ఆవిష్కరిస్తున్న బిగ్ 'సి' సంస్థ ఫౌండర్ మరియు సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి

ప్రముఖ మొబైల్ రిటైల్ దిగ్గజం బిగ్"సి'.. సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్‌తోపాటు రూ.5,999 విలువైన స్మార్ట్‌వాచ్, రూ.1,799 విలువైన ఎయిర్‌బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల మార్కెట్లోకి వచ్చిన ఒప్పో రెనో 13 మొబైల్ కొనుగోళ్లపై రూ.7,990 విలువ కలిగిన స్విస్ మిలిటరీ స్పీకర్‌తోపాటు ఏడాదిపాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

**స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.15 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్**

**బ్రాండెడ్ యాక్సెసరీస్‌పై 51 శాతం డిస్కౌంట్**

**వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు అవకాశం**

**ఐఫోన్ మొబైల్‌పై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**

**వివో-ఒప్పో మొబైల్ల కొనుగోలుపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్**

**వన్‌ప్లస్, రియల్‌మీ మొబైల్లపై రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**

**ఎంఐ మొబైల్లపై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**

**ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైళ్లు, స్మార్ట్‌టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేయవచ్చును.**

# ఉన్నట్టుండి పెరిగిన బంగారం ధర సడన్ షాక్ ఇచ్చిందిగా



గతేడాది బంగారం ధరలు కాస్త తగ్గుతూ వచ్చాయి. దీంతో మహిళలతో పాటు గోల్డ్ లవర్స్ కొనుగోళ్లకు చాలా ఆసక్తి చూపించారు. కొత్త ఏడాది పసిడి మరింత దిగొస్తుందని భావించారు. కొని దాచుకోవాలని భావించారు. మ్యారేజ్ సీజన్ సమయంలో ధరలు కొండెక్కుతాయి కాబట్టి ఇప్పుడే కొనేస్తే బెటర్ అని భావించారు. కానీ పసిడి తగ్గేదేలే అంటూ పరుగులు పెడుతోంది. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి కూడా గోల్డ్ రేట్స్ భారీగా పెరుగుతూ వస్తున్నాయి. ఇవాళ కూడా ధరలు పెరిగాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా కొండెక్కింది గోల్డ్. ప్రస్తుతం బంగారం ధరలు ఎంత ఉన్నాయి? గోల్డ్ రేట్స్ పెరగడానికి గల కారణాలు ఏంటి? అనేది ఇప్పుడు మనం చూద్దాం..

### గోల్డ్ పైకి.. సిల్వర్ కిందకు..!

నాల్రోజుల తర్వాత గోల్డ్ రేట్స్ స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్‌లో జనవరి 9, గురువారం ఉదయం చూసుకుంటే.. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.100 పెరిగి.. రూ.72 వేల 250 దగ్గరకు చేరింది. అదే 24 క్యారెట్ల స్వచ్ఛమైన పసిడి రేటు రూ.110 పెరిగి తులం రూ.78 వేల 820 పలుకుతోంది. తగ్గుతూ పోతున్న గోల్డ్ మళ్లీ ఊపందుకోవడానికి అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులే కారణమని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇక, బంగారం ధరలు పెరిగినా.. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతూ సిల్వర్ లవర్స్‌ను ఆకర్షిస్తోంది. ఇవాళ హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,00,000 వద్ద ట్రేడింగ్ అవుతోంది. పైన పేర్కొన్న పసిడి, వెండి ధరలు గురువారం పొద్దున 7 గంటల టైమ్‌లో ఉన్నవి. వీటి ధరల్లో ఒక్కోసారి మధ్యాహ్నానికే మార్పులు రావొచ్చు. కాబట్టి స్థానికంగా రేట్లు తెలుసుకోవడం మంచిది.

# కాస్త.. రిటర్న్ చూడు గురూ!



## పైసల ముచ్చట్లు

కాలం కన్నా వేగంగా మనిషి జీవితంతో ఆడుకుంటున్న వస్తువు ఏదైనా ఉందంటే.. అది డబ్బే! గుండె కూడా లబ్"డబ్బు' అంటూ నిమిషానికి అరవై కన్నా ఎక్కువసార్లు కొట్టుకుంటుందంటే మనిషికి మనీకి సంబంధం ఎంత స్ట్రాంగో అర్థం చేసుకోవచ్చు. అయితే బతకడానికి డబ్బు కావాలే కానీ, డబ్బే బతుకు కాకూడదు. ఈ సూక్ష్మాన్ని గ్రహించ లేక కొందరు కాసుల వేటలో జీవిత కాలాన్ని కరిగించేసుకుంటారు. ఈ సత్యాన్ని గుర్తించలేక కానీ సంపాదించకుండా కాలాన్ని భారంగా గడిపేవాళ్లూ ఉంటారు.కానీ, ఈ రెండు వైఖరులూ తప్పే! మన పెట్టుబడి కాలానుగుణంగా వృద్ధి సాధించాలి. అందుకు ఏం చేయాలో? ఈ కొత్త సంవత్సరంలో ఎలా ముందుకు వెళ్లాలో తెలుసుకుందాం.. మనిషి సంపాదనకు గ్యారెంటీ లేదు. జీతభత్యాలు, వ్యాపారంలో లాభాలు పెరిగినంత కాలం ఏ ఇబ్బందీ ఉండదు. కానీ, పరిస్థితులు తారుమారైనప్పుడే డబ్బు విలువ తెలుస్తుంది. రూపాయిని కంటిపాప కన్నా జాగ్రత్తగా చూసుకుంటూ విలువైన జీవితాన్ని కోల్పోతున్నవారు ఎందరో ఉన్నారు. ఎంత కూడబెట్టినా.. ఇంకా ఇంకా సంపాదించాలని పరుగులు తీస్తుంటారు. రాబడి కోసం జీవితాన్ని త్యాగం చేసుకోవద్దు. మనం సంపాదించిన రూపాయి మన కోసం పనిచేసేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అంటే.. మనం పొదుపు, మదుపు చేసిన రూపాయి.. మన జీవితాన్ని కుదుపులకు గురికాకుండా అదుపు చేయగలగాలి. అలా జరగాలంటే దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశించి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలి. అంతేకానీ, క్విక్‌మనీ రేస్‌లో అదృష్టం పరీక్షించుకుంటానంటే కుదరదు.

### ద్రవ్యోల్బణం కొలమానం

రాబోయే లాభాలను దృష్టిలో ఉంచుకొనే ఇన్వెస్ట్ చేస్తారు. నష్టాలు వస్తాయని చెబితే ఎవరూ ఇన్వెస్ట్ చేయరు కదా! లాభం వస్తుందని నమ్మకం ఉంటేనే ముందుకొస్తారు. కానీ, ఆ రిటర్న్ ఎంతన్నది ప్రధానం. మనదేశంలో ద్రవ్యోల్బణం సుమారు ఏడు శాతంగా ఉంటున్నది. అంటే నిత్యావసరాల ధరల్లో ఏటా ఏడు శాతం పెరుగుదల కనిపిస్తుందన్నమాట! ఇంకా చెప్పాలంటే మన ఖర్చులు ప్రతి సంవత్సరం రమారమి ఏడు శాతం పెరుగుతాయి. ఈ మేరకు మన పెట్టుబడిపై వచ్చే రిటర్న్ ఏడు శాతంగానే ఉందనుకోండి.. అప్పుడు మీకు వచ్చే లాభశాతం సున్నా! ద్రవ్యోల్బణం కన్నా తక్కువ శాతం రిటర్న్ వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ వల్ల మీ డబ్బు కరిగిపోతుంది తప్ప.. పెరగదు. అందుకే, మన ఇన్వెస్ట్‌మెంట్‌పై వచ్చే రిటర్న్ ఏడు శాతం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడే అది మేలైన పెట్టుబడి అవుతుంది. అప్పుడే మీ రూపాయి మరో రూపాయిని సంపాదిస్తున్నట్టుగా భావించాలి. దీర్ఘకాలం పెట్టుబడి అయితే మ్యూచువల్ ఫండ్స్ మంచి ఎంపిక. కనీసం 14 శాతం రిటర్న్ ఇక్కడ పొందే వెసులుబాటు ఉంటుంది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ మీద ఇన్వెస్ట్ చేసినా మంచిదే! ప్రతినెలా అద్దె రూపంలో ఆదాయం వస్తుంది! నెలవారీగా ఎలాంటి ఆదాయాన్ని ఇవ్వని స్థలం కన్నా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకోవడం మంచి పద్ధతి. బంగారం మీద ఇన్వెస్ట్‌మెంట్ కూడా 12 శాతం వరకు రిటర్న్ ఇస్తుంది. అయితే బంగారాన్ని బిస్కెట్ రూపంలో, బాండ్ రూపంలో కాకుండా.. ఆభరణాల రూపంలో కొనుగోలు చేయడం అవసరం. ఆ నగలను మీ ఇంట్లోవాళ్లు ధరించినప్పుడు వాళ్లు పొందే ఆనందాన్ని వెలకట్టలేం కదా! ఇలా రకరకాల రూపంలో ఇన్వెస్ట్ చేసి లాభాలు ఆర్జించొచ్చు.

### బీమా తర్వాతే ఏదైనా..

మీ జీవన సౌధానికి హెల్త్ ఇన్సూరెన్స్ పిల్లర్స్ లాంటివి. ఆ తర్వాత మీరు చేసే పెట్టుబడులు స్లాబుల్లాంటివి. పిల్లర్స్ లేకుండా ఎన్ని అంతస్తులు కడితే మాత్రం ఏం ప్రయోజనం? ఒక్క కుదుపుతోనే మీ జీవితం కుప్పకూలిపోతుంది. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి, మధ్యతరగతి, సగటు ఉద్యోగి అందరూ ఆరోగ్య బీమా కాన్సెప్ట్‌ను లోతుగా అర్థం చేసుకోవాలి. పాతికేండ్ల తర్వాత వైద్యానికయ్యే ఖర్చులను అంచనా వేసి.. ఆ మొత్తానికి ఇన్సూరెన్స్ తీసుకోవాలి. ముందుగా హెల్త్ ఇన్సూరెన్స్, తర్వాత కుటుంబ వ్యవహారానికయ్యే ఖర్చులు ఆ తర్వాతే ఇన్వెస్ట్‌మెంట్ గురించి ఆలోచించాలి. లేకపోతే ఊహించని ప్రమాదం జరిగి ఆస్పత్రిపాలైనా, దీర్ఘకాలిక వ్యాధిబారిన పడినా.. మీ కుటుంబం ఆర్థికంగా ఇరవై ఏండ్లు వెనకబడిపోతుందని గుర్తుంచుకోండి. కుటుంబసభ్యులు నలుగురు ఉన్నట్టయితే.. కోటి నుంచి కోటిన్నర రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం అవసరం. ఆరోగ్య బీమా విషయంలో పెద్దగా ఆలోచించి.. ఎక్కువ మొత్తానికి తీసుకుంటే మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చినవారు అవుతారు!

# మార్కెట్లను ముంచిన జీడీపీ



## తీవ్ర ఊగిసలాటల మధ్య నష్టపోయిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నాలుగేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోనున్నదని కేంద్ర ప్రభుత్వం అంచనాలను విడుదల చేయడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన సూచీలు చివరకు నష్టాల్లో ముగిశాయి. కార్పొరేట్ల మూడో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు కూడా ప్రారంభంకానుండటం కూడా మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల ఉపసంహరణ కొనసాగుతుండటం, రూపాయి మరింత బలహీనపడటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 50.62 పాయింట్లు కోల్పోయి 78,148.49 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 18.95 పాయింట్లు కోల్పోయి 23,688.95 వద్ద నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించనుండటం, క్యూ3లో కార్పొరేట్లు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటం మార్కెట్లో తీవ్ర ఆటుపోటులకు లోనయ్యాయని, చివర్లో బ్లూచిప్ సంస్థల నుంచి లభించిన మద్దతుతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా బాండ్ ఈల్డ్‌లు పెరుగుతుండటం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, టీసీఎస్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, మారుతి లాభాల్లో ముగిశాయి. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ 1.12 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.08 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే కన్స్యూమర్ డ్యూరబుల్ 1.86 శాతం నష్టపోగా, క్యాపిటల్ గూడ్స్ 1.34 శాతం, సర్వీసెస్ 1.26 శాతం, పవర్ 1.17 శాతం, యుటిలిటీ రంగ షేర్లు కుదేలవగా..ఎనర్జీ, ఐటీ, ఆయిల్‌అండ్‌గ్యాస్, రియల్టీ, టెక్, ఐటీ రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

### స్టాండర్డ్ గ్లాస్ ఐపీవో 182 రెట్ల బిడ్డింగ్‌లు

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. సంస్థ జారీ చేసిన షేర్ల కంటే 182.57 రెట్ల అధిక బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. రూ.410 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి సంస్థ జారీ చేసిన 2,08,29,567 షేర్లకుగాను 3,80,27,59,991 షేర్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ విభాగం నుంచి అత్యధికంగా 327 రెట్ల సబ్‌స్క్రిప్షన్ కాగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ 275 రెట్లు, రిటైల్ విభాగం 64 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. సోమవారం ప్రారంభమైన ఈ వాటా విక్రయం బుధవారం ముగిసింది. ఇష్యూ సైజ్ రూ.133-140 మధ్యలో నిర్ణయించింది.

### రూపాయి కకావికలం

రూపాయి కకావికలమైంది. వరుసగా రెండోరోజు బుధవారం ఒకేరోజు 17 పైసలు పడిపోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.91కి పడిపోయింది. అమెరికా కరెన్సీ డాలర్ మరింత బలోపేతం కావడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమండటం వల్లనే రూపాయి భారీగా పతనమైంది.

# 2030 నాటికి 17 కోట్ల కొత్త జాబ్స్ ఫ్యూచర్ జాబ్స్ నివేదికలో



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కూడా 'ఫ్యూచర్ జాబ్స్ రిపోర్ట్-2025'లో కీలక విషయాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిపింది. దీంతోపాటు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి రావచ్చని వెల్లడించింది. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తాజా ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ నివేదిక ప్రకారం భారతీయ కంపెనీలు ఏఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీల వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

### ఏ ఉద్యోగాలు హిట్

నివేదిక ప్రకారం 35% భారతీయ కంపెనీలు సెమీకండక్టర్లు, కంప్యూటింగ్ టెక్నాలజీ తమ వ్యాపారాన్ని పూర్తిగా మార్చగలవని విశ్వసిస్తున్నాయి. అయితే ఈ సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 20% మాత్రమే. అదేవిధంగా 21% భారతీయ యజమానులు క్వాంటం, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ముఖ్యమైనవిగా భావిస్తారు, ఇది ప్రపంచంలోని 12%గానే ఉంది. బిగ్ డేటా, మెషీన్ లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు భారతదేశంలో వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపింది. ఇవి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ట్రెండ్‌లకు సరిపోతాయని చెప్పింది. టాలెంట్ కొరతను ఎదుర్కొనేందుకు భారతీయ కంపెనీలు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నాయని ప్రస్తావించింది.

### భారతదేశంలో నైపుణ్యాలకు డిమాండ్

67% కంపెనీలు కొత్త, విభిన్న టాలెంట్ పూల్స్‌పై దృష్టి సారిస్తున్నాయి. 30% కంపెనీలు డిగ్రీ షరతును తొలగించి నైపుణ్యాలకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ గణాంకాలు వరుసగా 47%, 19%గా ఉన్నాయి. నైపుణ్యాల డిమాండ్‌లో భారతదేశం, అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి. కానీ వ్యత్యాసం ఏమిటంటే అమెరికాలో ప్రజలు దాని అధ్యయనంపై ఆసక్తి చూపుతున్నారు. అయితే భారతదేశంలో కార్పొరేట్ కంపెనీలు తమ ఉద్యోగులకు నేర్పించడానికి పెట్టుబడి పెడుతున్నాయి.

### 2030 నాటికి భారతదేశంలో ఏమి మారుతుంది?

2030 నాటికి డిజిటల్ టెక్నాలజీల విస్తరణ, వాతావరణ చర్యలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంలో ఉద్యోగాలను పునర్నిర్మించగలవని నివేదిక సూచిస్తుంది. ఇది కాకుండా భారతదేశ యువత జనాభాకు ప్రధాన సహకారం ఉంటుంది. నివేదిక ప్రకారం రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ శ్రామిక శక్తిలో మూడింట రెండు వంతుల మంది భారతదేశం, ఆఫ్రికా వంటి ప్రాంతాల నుంచి ఉంటారు.

### ప్రపంచంలో ఉద్యోగాల పరిస్థితి

నివేదిక ప్రకారం 2030 నాటికి 170 మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఇదే సమయంలో 92 మిలియన్ల ఉద్యోగాలు కూడా కోల్పోతారు. అంటే 78 మిలియన్ల కొత్త ఉద్యోగాలు వచ్చే ఛాన్సుంది. కొత్త ఉద్యోగాలలో రైతులు, డెలివరీ డ్రైవర్లు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు వంటి జాబ్స్ ఉంటాయి. అదే సమయంలో కారణంగా క్యాషియర్, అడ్మిన్ అసిస్టెంట్ వంటి జాబ్స్ తగ్గుతాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న 40% నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. 63% మంది యజమానులు తమ వ్యాపారాన్ని మార్చడానికి ఇదే అతిపెద్ద అడ్డంకిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త టెక్నాలజీలు, నైపుణ్యాలను అలవర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న వారికే భవిష్యత్‌లో ఉద్యోగాలు ఉంటాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ రేసులో భారత్ చేరడమే కాకుండా అనేక విధాలుగా ముందుందని తెలిపింది.

# పాన్ వరల్డ్ లో ఆ భామలకే పెద్ద పీట!



ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమ టార్గెట్ -పాన్-వరల్డ్- లో సంచలనం సృష్టించడం. దేశీయ మార్కెట్‌నే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో దక్షిణాది దర్శకులు భారీ బడ్జెట్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో దర్శకులు తమ సినిమాల్లోని కథానాయికల ఎంపిక విషయంలో కొత్త ఒరవడిని సృష్టి స్తున్నారు. గ్లోబల్ మార్కెట్‌ను ఆకట్టుకోవడానికి, బాలీవుడ్ ఆడియన్స్‌కు దగ్గరవ్వడానికి మన డైరెక్టర్లు అంతా బాలీవుడ్ భామలకే పెద్ద పీట వేస్తున్నారు. ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం -వారణాసి- కోసం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ప్రియాంక చోప్రాను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. నవతరం మాస్ సినిమాల స్పెషలిస్ట్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా -స్పిరిట్- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో కూడా బాలీవుడ్ ముద్దుగుమ్మలనే ఎంపిక చేసారు. ప్రభాస్ సరసన త్రిప్తీ డిమ్రీని ఎంపిక చేయగా, మరో పాత్రకు ఐశ్వర్య దేశ్ తీసుకున్నారు. ూశ్రీంశీ =ఖుః - పవన్ తో ఇంకొకటి అంటే.. -యానిమల్- సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిన త్రిప్తీ డిమ్రీ ప్రభాస్ సరసన నటిస్తుండటంతో సినిమాపై బాలీవుడ్‌లో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సౌత్ హీరో - నార్త్ హీరోయిన్ అనే కాంబినేషన్ ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ మంత్రంగా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల విషయంలోనూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రామ్ చరణ్ నటిస్తోన్న -పెద్ది- చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే ఎన్టీఆర్ సరసన -దేవర- సినిమాలోనూ ఆమెనే కథానాయికగా నటించింది. ధురంధర్ 2.. తెలుగులో ఇంతలా ఊహించలేదేమో! -దేవర 2- లో తంగగా జాన్వీ కపూర్ ప్రేక్షకుల మరంత దగ్గర కానుంది. శ్రీదేవి తనయగా బాలీవుడ్‌లో క్రేజ్ సంపాదించుకున్న జాన్వీ ఈ రెండు మెగా ప్రాజెక్టుల ద్వారా టాలీవుడ్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే పనిలో ఉంది. ఆమె రాకతో ఈ సినిమాలకు హిందీ బెల్ట్‌లో విపరీతమైన క్రేజ్ వస్తోంది. ఇలా దక్షిణాది దర్శకులు బాలీవుడ్ నటీమణుల వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం మార్కెట్ విస్తరణే. దక్షిణాది నటుల యాక్షన్ మాస్ ఇమేజ్‌కు బాలీవుడ్ హీరోయిన్ల గ్లామర్ తోడైతే సినిమాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. అంతే కాదు ఓటీటీ , శాటిలైట్ హక్కుల పరంగా కూడా ఇలాంటి కాంబినేషన్లకు భారీ ధర పలుకుతోంది. అందుకే కథానాయికల ఎంపికలో దర్శకులు ఎక్కడా రాజీ పడలేదు. పాన్-ఇండియా లేదా పాన్-వరల్డ్ అప్పీల్ ఉన్న భామలనే ఎంచుకుంటున్నారు. భవిష్యత్ లో టాలీవుడ్ గ్లోబల్ సినిమాకు కేరాఫ్ అడ్రస్‌గా మారునుంది. మన హీరోల సత్తాకు బాలీవుడ్ భామల పాపులారిటీ తోడవ్వడం వల్ల భారతీయ సినిమా రేంజ్ అంతకంతకు పెరుగుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని భారీ పాన్-వరల్డ్ ప్రాజెక్టుల్లో ఇలాంటి క్రేజీ కాంబినేషన్లను చూడబోతున్నాం.



# 3 రోజుల్లో దురంధర్ 2 సంచలనం

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో -దురంధర్: ది రివెంజ్- (దురంధర్ 2) సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 501.04 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. మార్చి 19న విడుదలైన ఈ సినిమా కేవలం రెండు రోజుల్లోనే ఇండియాలో 500 కోట్ల గ్రాస్ వసూళ్లను అధిగమించింది. మూడవ రోజు ఏకంగా 113 కోట్లు రాబట్టడంతో దేశీయంగా మొత్తం వసూళ్లు 339.27 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికి 500కోట్ల గ్రాస్ వసూలైందని -సాక్ నిల్క్- తన కథనంలో పేర్కొంది. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రానికి ఆదిత్యాధర్ దర్శకత్వం వహించారు. ూశ్రీంశీ =ఖుః - బాలకృష్ణ -- వివేక్ ఆత్రేయ కాంబోలో గ్యాంగ్‌స్టర్ సినిమా! ూఃజవతీఅంవఎవత్ ఈ సినిమా సక్సెస్ కేవలం భారత్‌కే పరిమితం కాకుండా గ్లోబల్ స్థాయిలో మార్మోగిపోతోంది. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌లో -దురంధర్ 2- పోస్టర్లు, డిజిటల్ బిల్‌బోర్డ్‌లు ప్రదర్శితం కావడంతో అంతర్జాతీయంగా ఈ చిత్రం క్రేజ్ ప్రజలకు అర్థమవుతోంది. రణవీర్ సింగ్ దురంధరుని లుక్ టైమ్స్ స్క్వేర్ స్క్రీన్‌లపై మెరవడం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే వాణిజ్య కేంద్రంలో మన ఇండియన్ సినిమా తళుక్కుమనడం భారతీయ సినిమా గర్వించదగ్గ విషయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పవన్ తో ఇంకొకటి అంటే.. సాక్ నిల్క్ బాక్సాఫీస్ లెక్కల ప్రకారం.. అతి తక్కువ కాలంలో 500 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రాల జాబితాను పరిశీలిస్తే.. -దురంధర్ 2- అగ్రస్థానంలో నిలుస్తుంది. గతంలో బాహుబలి 2 (హిందీ వెర్షన్ ఇతర వెర్షన్లు కలుపుకుని వరల్డ్ వైడ్) కేవలం 3 నుండి 4 రోజుల్లో ఈ మైలురాయిని అందుకుంది. అలాగే ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 చిత్రాలు కూడా విడుదలైన 3-4 రోజుల్లోనే 500 కోట్ల గ్రాస్ మార్కును చేరుకున్నాయి. షారుఖ్ ఖాన్ నటించిన -జవాన్- చిత్రం కేవలం 4 రోజుల్లో ఈ ఘనత సాధించగా, రజనీకాంత్ జైలర్ 7 రోజుల్లో ఈ మార్కును దాటింది. రిషబ్ శెట్టి కాంతార, విక్కీ కౌశల్ చావా చిత్రాలు లాంగ్ రన్‌లో ఈ వసూళ్లను సాధించాయి. ధురంధర్ 2.. తెలుగులో ఇంతలా ఊహించలేదేమో! ప్రస్తుతం -దురంధర్ 2- వసూళ్ల ప్రవాహం చూస్తుంటే ఇది వెయ్యి కోట్ల క్లబ్ వైపు శరవేగంగా దూసుకుపోతుందని స్పష్టమవుతోంది. ఆదిత్యా ధర్ టేకింగ్ , నటీనటుల పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్నాయి. ముఖ్యంగా రణవీర్ సింగ్ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలవనుంది. బాక్సాఫీస్ వద్ద ఈ రేంజ్ ఊచకోత కోస్తున్న ఈ సినిమా భవిష్యత్తులో ఇంకెన్ని రికార్డులను బద్దలు కొడుతుందో వేచి చూడాలి. దర్శకధీరుడి ప్రశంసలు ఇండియా మొత్తం గర్వపడే సినిమా తీశాం.. 'బైకర్' ఈవెంట్‌లో శర్వానంద్ ఇప్పటికే దురంధర్ 2 పై టాలీవుడ్ టాప్ స్టార్లు అందరూ ప్రశంసలు కురిపించారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి సైతం ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించారు. దురంధర్ -1 తనకు బాగా నచ్చిందని.. కానీ దురంధర్ 2 స్కేల్ - సోల్ పరంగా మొదటి భాగాన్ని మించిపోయిందని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. నాలుగు గంటల నిడివి ఉన్న సినిమాను తీయడానికి ఎంతో ధైర్యం కావాలని.. ప్రేక్షకులు చివరి ఫ్రేమ్ వరకు సీటుకే అతుక్కుపోయేలా ఆదిత్యా ధర్ మాయ చేశారని రాజమౌళి కొనియాడారు. రైటింగ్, కాస్టింగ్, మ్యూజిక్, ఎమోషనల్ పతాక స్థాయి సన్నివేశాలు ఈ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లాయని ఆయన ప్రశంసించారు.

# బాలకృష్ణ వివేక్ ఆత్రేయ కాంబోలో గ్యాంగ్‌స్టర్ సినిమా!



తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్ ఫిక్స్ అయింది అన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ, యువ దర్శకుడు వివేక్ ఆత్రేయతో కలిసి ఒక కొత్త సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా ముంబై బ్యాక్‌డ్రాప్‌లో జరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. ఈ వార్త బయటకు రావడంతో అభిమానుల్లో మంచి ఆసక్తి ఏర్పడింది. రజినీకాంత్ కోసం రాసిన కథలు బాలయ్య...! మొదట ఈ కథను సూపర్ స్టార్ రజనీకాంత్‌కు చెప్పారని సమాచారం. అయితే ఆయన కూలీ సినిమా తర్వాత మరో గ్యాంగ్‌స్టర్ కథ చేయాలనే ఆసక్తి లేకపోవడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారం. దీంతో ఈ కథ బాలకృష్ణ దగ్గరకు వచ్చింది. చివరకు బాలయ్య ఈ ప్రాజెక్ట్‌ను ఓకే చేయడంతో సినిమా త్వరలోనే షూటింగ్‌కు వెళ్లనుంది అని తెలుస్తోంది. పవన్ తో ఇంకొకటి అంటే.. వివేక్ ఆత్రేయ సినిమాలు ఎప్పుడూ కొత్తగా ఉంటాయి. ఆయన మెంటల్ మదిలో సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. తర్వాత బ్రోచేవారెవరురా అనే క్రైమ్ కామెడీతో మంచి హిట్ అందుకున్నారు. 2022లో వచ్చిన అంటే సుందరానికి సినిమా కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇటీవల వచ్చిన సరిపోదా శనివారం సినిమా ఆయనకు మరో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చేసే దర్శకుడు, మాస్ హీరో బాలకృష్ణతో పని చేయడం చాలా ఆసక్తికరంగా మారింది. బాలయ్యను స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఎలా చూపిస్తారో అని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో యాక్షన్‌తో పాటు మంచి కథ కూడా ఉంటుందని టాక్. ధురంధర్ 2.. తెలుగులో ఇంతలా ఊహించలేదేమో! ఇదిలా ఉంటే, బాలకృష్ణ మరో సినిమా చీడీఖ 111తో కూడా బిజీగా ఉన్నారు. ఈ సినిమాకు గోపిచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రంలో నటుడు సముద్రఖని ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో పని చేయడం తనకు అదృష్టమని ఆయన చెప్పారు. చీడీఖ 111 సినిమాను వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. హీరోయిన్‌గా నయనతార నటించే అవకాశం ఉందని సమాచారం. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇలా రెండు భారీ సినిమాలతో బాలకృష్ణ మరోసారి తన స్ట్రాంగ్ ప్రెజెన్స్ చూపిస్తున్నారు. ఈ రెండు సినిమాలపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.

# ఎస్కలేటర్‌పై దిశా పటానీ టాప్ యాంగిల్ సరికాదేమో!

లక్మే ఫ్యాషన్ వీక్ వేదికగా నటి దిశా పటానీ తన గ్లామర్స్ లుక్‌తో గుబులు పెంచిన వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారాయి. అయితే దిశాకు చెందిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న లక్మే ఫ్యాషన్ వీక్ గ్లామర్ ప్రపంచంలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వేదికపై బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ తనదైన శైలిలో ర్యాంప్ వాక్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. అదిరిపోయే డిజైనర్ దుస్తుల్లో దిశా మెరిసిన తీరు ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేసింది. దిశాతో పాటు మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా వంటి టాప్ హీరోయిన్లు కూడా ఈ వేదుకలో పాల్గొని తమ తళుకుబెళుకులతో మురిపించారు. పాన్ వరల్డ్ లో ఆ భామలకే పెద్ద పీట! ూఃజవతీఅంవఎవత్ అయితే ఈ వేదుకలో దిశా పటానీకి సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో విమర్శలకు దారితీసింది. దిశా వేదికకు వెళ్లకకు వెళ్లే ముందు ఎస్కలేటర్ పై వెళుతుంటే.. ఒక వ్యక్తి తనను -టాప్ యాంగిల్-లో వీడియో తీయడం చర్చనీయాంశమైంది. ఒక దురభిమాని చేసిన ఈ పనిని నెటిజన్లు తీవ్రంగా తప్పుబడుతున్నారు. అభిమానం పేరుతో ఇలాంటి పనులు చేయడం ఏమాత్రం సరికాదని.. దీనిని -దురభిమానం-గా భావించాలని సోషల్ మీడియా వేదికగా మండిపడుతున్నారు. బాలకృష్ణ -- వివేక్ ఆత్రేయ కాంబోలో గ్యాంగ్‌స్టర్ సినిమా! కథానాయికలు పబ్లిక్ ప్రాపర్టీ కాదు.. వారికి కూడా వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవం ఉంటాయని నెటిజన్లు హితవు పలుకుతున్నారు. వారు ధరించే దుస్తుల విధానాన్ని బట్టి వారిని తక్కువ చేసి చూడకూడదని.. సెలబ్రిటీల విషయంలో కనీస గౌరవంతో వ్యవహరించాలని సూచిస్తున్నారు. అసభ్యంగా ఫోటోలు తీయడం, రహస్యంగా వీడియోలు తీయడం వంటి చర్యలు నేటి డిజిటల్ యుగంలో



పెరిగిపోతున్నాయని.. ఇలాంటి వికృత చేష్టలను కచ్చితంగా నిరసించాల్సిందేనని అభిప్రాయపడుతున్నారు. ూశ్రీంశీ =ఖుః - పవన్ తో ఇంకొకటి అంటే.. ఇక లక్మే ఫ్యాషన్ వీక్ విషయానికి వస్తే.. గత కొద్ది రోజులుగా ఈ ఈవెంట్ ముంబైలో ఎంతో ఘనంగా సాగుతోంది. ఈ ఏడాది ఫ్యాషన్ వీక్ ఐదు రోజుల పాటు జరగనుంది. ఇప్పటివరకు దిశా పటానీ, తమన్నా భాటియా, సారా అలీ ఖాన్, అనన్యా పాండే వంటి దాదాపు 15 మందికి పైగా అగ్ర కథానాయికలు పలు టాప్ బ్రాండ్ల తరఫున ర్యాంప్ వాక్ చేసి సందడి చేశారు. మరో రెండు రోజుల్లో మరికొంతమంది స్టార్ సెలబ్రిటీలు ఈ వేదికపై మెరిసే అవకాశం ఉంది. ఫ్యాషన్ షోలు అనేవి కళను, సృజనాత్మకతను ప్రదర్శించే వేదికలు. అక్కడ నటీనటుల అందాన్ని ఆస్వాధించడంలో తప్పులేదు కానీ.. వారి గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించడం సభ్యసమాజానికి మంచిది కాదు. దిశా పటానీ వీడియో విషయంలో వ్యక్తమవుతున్న నిరసన.. భవిష్యత్తులోనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని కోరుకుందాం. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. దిశా పటానీని చివరిగా తెలుగు ఆడియెన్ కల్కి 2898 ఏడి, కంగువ చిత్రాలలో వీక్షించారు. మళ్లీ ఎప్పుడు ఈ భామ సౌత్ లో కనిపిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఫ్లాపుల కారణంగా.. అటు హిందీలో ఈ భామ కెరీర్ అంతంత మాత్రంగానే సాగుతోంది.

# దశాబ్దం తర్వాత సంచలన కాంబినేషన్!



దశాబ్దం క్రితం ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన తమిళ అనువాద చిత్రం -బిచ్చగాడు- ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. కొడుకు-తల్లి కాన్సెప్ట్ కు తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. ఎంతో ఎటషనల్ గా కనెక్ట్ అయిన చిత్రమిది. విజయ్ ఆంటోనీ నటన..శశి మేకింగ్ సినిమాను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాయి. ఇలాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఇద్దరు మళ్లీ కలిసి పని చేసింది లేదు. ఈ కాంబినేషన్ లో మరో సినిమా కావాలని అభిమానులు ఎంతో కాలంగా అడుగుతున్నా? ఇద్దరు సైలెంట్ గానే ఉన్నారు. తాజాగా ఆ కోరిక దశాబ్ద కాలానికి తీరబోతుంది. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే.. ూశ్రీంశీ =ఖుః - పాన్ వరల్డ్ లో ఆ భామలకే పెద్ద పీట! ూఃజవతీఅంవఎవత్ -బిచ్చగాడు- తర్వాత విజయ్ ఆంటోనీ నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా రకరకాల ప్రయోగాలు చేశారు. -కిల్లర్-, -కొలై-, -బిచ్చగాడు 2- వంటి చిత్రాలతో పలకరించినప్పటికీ -బిచ్చగాడు- మొదటి భాగం అందించిన స్థాయి విజయాన్ని మాత్రం అందుకోలేకపోయారు. కొన్ని ప్రయోగాలు విమర్శకుల ప్రశంసలు పొందినా కమర్షియల్‌గా ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. దీంతో ఆయన మళ్ళీ ఫామ్‌లోకి రావాలంటే బలమైన కథ, పక్కా మేకింగ్ అవసరమని అభిమానులు భావిస్తున్నారు. మరోవైపు దర్శకుడు శశి కూడా -బిచ్చగాడు- తర్వాత మరో భారీ హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. ూశ్రీంశీ =ఖుః - బాలకృష్ణ -- వివేక్ ఆత్రేయ కాంబోలో గ్యాంగ్‌స్టర్ సినిమా! ఆయన చేసిన ప్రయత్నాలు బాగున్నప్పటికీ ఆ మ్యాజిక్ మాత్రం మళ్లీ రిపీట్ కాలేదు. విలక్షణమైన ఎమోషన్‌ను పట్టుకోవడంలో దిట్ట అయిన శశి విజయ్ ఆంటోనీ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా అద్భుతమైన కథలను సిద్ధం చేయగలరు. ఈ క్రమంలోనే దశాబ్ద కాలం తర్వాత ఇద్దరు మళ్లీ చేతులు కలిపారు. ప్రస్తుతం ఇద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రానికి తెలుగు వెర్షన్ టైటిల్ గా -వంద దేవుళ్లు- అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసారు. పేరులోనే ఒక రకమైన ఆధ్యాత్మిక , సామాజిక కోణం కనిపిస్తుండటంతో ఈ సినిమా కూడా -బిచ్చగాడు- తరహాలోనే బలమైన ఎమోషనల్ అండ్ సోషల్ డ్రామాగా ఉండబోతోందని అర్థమవుతోంది. ూశ్రీంశీ =ఖుః - పవన్ తో ఇంకొకటి అంటే.. విజయ్ ఆంటోనీ మార్క్ నటనకు, శశి మార్క్ హృదయాన్ని హత్తుకునే సన్నివేశాలు తోడైతే ఈ సినిమా మరో సెన్సేషన్ అవ్వడం ఖాయం. దశాబ్దం తర్వాత ఈ సంచలన కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ అయింది. పోస్టర్ లో ఆద్యంతం సహజత్వం హైలైట్ అవుతుంది. చెరుకు తోట మధ్యలో హీరో-హీరోయిన్ నేచురల్ లుక్ ఇంట్రెస్టింగ్. దర్శక, హీరో కెరీర్ ఈ చిత్రం ఎంతో కీలకమైంది. విజయంతో బౌన్స్ బ్యాక్ అవ్వాలని కసి పట్టుదలతో పనిచేస్తున్నారు. -బిచ్చగాడు- మ్యాజిక్ రిపీట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. మరేం జరుగుతుందన్నది చూడాలి.

# హృతిక్ రోషన్ ఒం ఏలియన్ రాకీ..ప్రాజెక్ట్ హైల్ మేరీ వీడియో వైరల్..!



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ మరోసారి తన క్రియేటివ్ ఐడియాతో అభిమానులను ఆకట్టుకున్నాడు. హాలీవుడ్ సినిమా ప్రాజెక్ట్ హైల్ మేరీ ను భారతీయ ప్రేక్షకులకు పరిచయం చేయడానికి ఆయన ఒక స్పెషల్ ప్రమోషన్ వీడియోలో కనిపించారు. ఈ వీడియోలో హృతిక్, ఆ సినిమాలోని ఏలియన్ పాత్ర 'రాకీ'తో కలిసి కనిపించడం విశేషం. ఏలియన్ జాదూతో హృతిక్ రోషన్..! ఈ వీడియో ప్రత్యేకత ఏమిటంటే, హృతిక్ పాత సైన్స్ ఫిక్షన్ సినిమా కోయీ మిల్ గయా గుర్తు రావడం. ఆ సినిమాలో హృతిక్‌కు స్నేహితుడిగా ఉన్న ఏలియన్ 'జాదూ' కూడా ఈ వీడియోలో కనిపిస్తుంది. రాకీ, జాదూ ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం అభిమానులకు నాస్టాల్జియా ఫీలింగ్ ఇస్తోంది. ూశ్రీంశీ =ఖుః - బాలకృష్ణ -- వివేక్ ఆత్రేయ కాంబోలో గ్యాంగ్‌స్టర్ సినిమా! ూఃజవతీఅంవఎవత్ వీడియోలో హైలైట్‌గా నిలిచిన సీన్ హృతిక్ రోషన్ తన ప్రసిద్ధ పాట ఏక్ పల్ కా జీనాలోని డ్యాన్స్ స్టెప్‌ను రాకీకి నేర్పించడం. ఒక ఏలియన్ ఆ స్టెప్ నేర్చుకోవడం చూడటం చాలా సరదాగా ఉంటుంది. అదే సమయంలో రాకీతో హృతిక్ స్నేహాన్ని చూసి జాదూ ఇచ్చే రియాక్షన్ వీడియోకి మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ఈ క్రాసోవర్ వీడియో ద్వారా భారతీయ ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. హృతిక్ మరియు జాదూ మధ్య ఉన్న అనుబంధాన్ని ఉపయోగించి కొత్త సినిమా కథను సులభంగా పరిచయం చేస్తున్నారు. ూశ్రీంశీ =ఖుః - పవన్ తో ఇంకొకటి అంటే.. ప్రాజెక్ట్ హైల్ మేరీ సినిమా ప్రముఖ రచయిత ఆండీ వీర్ రాసిన నవల ఆధారంగా రూపొందింది. ఈ కథ అంతరిక్షంలో జరిగే ఒక సాహస గాథగా చూపించనున్నారు దర్శకుడు. ఇందులో హీరోగా ర్యాన్ గోస్లింగ్ నటిస్తున్నారు. అతను స్పేస్‌లో ఒంటరిగా మేల్కొని తన మిషన్ గురించి తెలుసుకునే ప్రయాణం కథలో ముఖ్య భాగంగా కుందబోతోందంట. ఈ సినిమాను ఫిల్ లార్డ్, క్రిస్టోఫర్ మిల్లర్ దర్శకత్వం వహించారు. సాండ్రా హుల్లర్, కెన్ లెయుంగ్ తదితరులు కూడా ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 26, 2026న ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఐమాక్స్.. ఇతర ఫార్మాట్లలో విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559